23-4-56

Reg H 45 Estd 1925
GOLKONDA PATRIKA
HYDERABAD. Dn.

సంపుటి 9 : సంచిక 109
వేటీలు 4 : వెల 0-1-0
హైద్రాబాద్ : సోమవారం
23-4-1956

తెలంగాణా జాతీయ దిన పత్రిక

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ:

100387

అడ్రసు మార్పు

మా ఖాతాదారులకు మరియు అభిమానులకు తెలియచేయునదేమనగా మా బట్టల దుకాణము ఇది వరలో వున్న మెయిన్ రోడ్డు (బజారులోనే) మెసర్స్ జయప్రకాష్ మెడికల్ స్టోర్సు ప్రక్కకు మార్చనైనది.

పాల వెంకటనర్సయ్య, బట్టల వర్తకులు.
మెయిన్ రోడ్, వరంగల్.

యుద్ధమే సంభవిస్తే మానవ జాతి సర్వనాశనం తప్పదు

నేటి పరిస్థితులలో యుద్ధం ఏమాత్రం తగదని ఐసెన్ హోవర్ ఉద్ఘాటన

ఎన్నిమార్పులు జరిగినా స్టాలిన్ విదేశవిధానం మారలేదని వివరణ

వాషింగ్టన్, ఏప్రిల్ 22

ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నిన్న అమెరికా వార్తా పత్రికా సంపాదకులు ఏర్పాటుచేసిన విందుసందర్భంలో ప్రసంగిస్తూ నేటికాలంలో యుద్ధమనేది ఏమాత్రం సరిపడని విషయమనీ, దాని ఫలితంగా మానవజాతి యే సర్వనాశనం కాగలదని ఉద్ఘాటించారు.

ఇంతవరకూ జరిగిన మార్పులు ఎలాఉన్నా స్టాలిన్ విదేశాంగ విధానం ప్రస్తుత సోవియట్ నాయకులచే మార్చలేదని అన్నారు.

ప్రెసిడెంటు విదేశాంగ విధానాన్ని వివరిస్తూ అమెరికా క్రొత్తగా స్వాతంత్ర్యాన్ని సాధించిన దేశాలకు సహాయం చేయవలసి వున్నదని అన్నారు.

"ప్రపంచ చరిత్ర స్వాతంత్ర్యం వైపుకు ప్రయాణం చేస్తున్నది. చివరకు నియంతృత్వం నశించవలసి వస్తుంది.

"గత దశాబ్దంలో 65 కోట్ల జనాభాగల 18 దేశాలు స్వాతంత్ర్యాన్ని సాధించాయి" అని ఐసెన్‌హోవర్ అన్నారు.

"నూతనంగా స్వాతంత్ర్యాన్ని సాధించిన దేశాలు పటిష్ఠం అయేటట్లు మనం ప్రోత్సహించాలి. మనం మిగతా ప్రపంచంనుండి వేరుపడి వుంటే శాంతిలో మనం సౌభాగ్యాన్ని సాధించలేము.

"మనంకూడ యితరులకు సహాయపడాలి. ఆర్థిక. సాంకేతిక సహాయం అందజేయాలి. మారుతున్న కాలాన్నిబట్టి పరస్పర భద్రతకు అభివృద్ధి కార్యక్రమాన్ని రూపొందించాలి.

"సోవియట్ రష్యాలో ఒకనియంత్రుత్వాన్ని వ్యతిరేకించినా మరుక్షణ నియంత్రుత్వం యింకా అక్కడ వుంది.

ప్రపంచ యుద్ధానంతరం తలెత్తిన వివిధ అంతర్జాతీయ సమస్యలు యింకనూ అపరిష్కృతంగానే ఉన్నవి. స్వతంత్ర దేశాలు తమ కట్టుదిట్టాలను సడలించుకోవడానికి గాను సోవియట్ విధానంలో యింకా ముఖ్యమైన మార్పులు రావాలి.

యుద్ధం నేడు కాలానుగుణ్యమైనదికాదు గనుక నమ్మకమైన రక్షణలతో ఆయుధాలను తగ్గించడానికే యిప్పుడు ప్రయత్నం జరగాలి. ఇంతవరకు అట్టి రక్షణల్ని ఆమోదించడానికి సోవియట్ రష్యా నిరాకరించినది.

స్టాలిన్ ఇతర దేశాలపట్ల గావించిన అనేక తప్పులు అతని అనుచరులచే యింకను అనుసరించబడుతున్నవి. జర్మనీ ఏకీకరణ జరగనేలేదు. తూర్పు బెర్లిన్ దేశాలు సోవియట్ అధీనంలోనే ఉన్నవి. ఆసియాలో కొరియా విభజించబడివుంది. సుస్థిరమైన శాంతి యింకనూ సాధించబడలేదు. ప్రపంచాన్ని విభజిస్తున్న ఈ అన్యాయాలను తొలగించడానికి మనం చేస్తున్న ప్రయత్నాలలో సత్ఫలము పరిష్కారానికి అన్ని పద్ధతుల్ని పరిశీలించడానికి మనం సిద్ధంగానే ఉన్నాం.

"మనం ఎక్కువగా గౌరవించే మిత్రుల మధ్య గల వివాదాల్ని తొలగించడం ముఖ్యమైన అంశం. ఈ విషయమై ప్రతిపక్షమూ తమను అమెరికా బలపరచాలని కోరుకొంటుంది. ఇది అసాధ్యం. న్యాయమైన పరిష్కారాన్ని కనుగొనాలనే మన వాంఛితాన్ని అది విచ్ఛిన్నం చేయును-

"మధ్య ప్రాశ్చాత్యానికి నామాటలు ముఖ్యంగా వర్తిస్తాయి- ఆ ప్రాంతంలో శాంతి సాధనకు మనం కృషి చేస్తాం"అని ఆయనన్నారు-

దంత రక్షణకు తేనీరు మంచిది!

అట్లాంటిక్ సిటీ, ఏప్రిల్ 22

దంత క్షీణతను నివారించడానికిగాను ఒక సంవత్సరము వయస్సు ఉన్నప్పటినుండే తేనీటిని సేవించాలని ప్రముఖ శాస్త్రజ్ఞుడు డా॥ జె. ఎఫ్. మెక్లెండన్ అన్నారు.

అయితే దానిలో చక్కెర వేయరాదని, పిల్లలు ఎక్కువగా పాలు త్రాగాలనీ ఆయన పేర్కొన్నారు. పండ్ల క్షీణతను నిరోధించే ప్లోరిన్ తేనీటిలో ఎక్కువగావుంటుందని ఆయన పేర్కొన్నారు. ఎలుకలలో ఈ విషయమై పరిశోధించగా ఆ విషయము ఋజువైందని ఆయన వివరించారు.

మానవజాతికి తేనీరు చాల ఉపయోగాన్ని కల్గించునని పేర్కొంటూ, అయితే చక్కెర లేకుండా దైనా వారికి పలికే దానిని సేవించాలని, చక్కెర క్షీణతకు దారితీస్తుందనీ ఆయన పేర్కొన్నారు.

బొంబాయి రాజధానిగా సంయుక్త మహారాష్ట్రం

ప్రధాని నెహ్రూకు మెమోరాండం సమర్పించ మహారాష్ట్ర ఎం.పి.ల నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

పార్లమెంటులోని వివిధ పార్టీలకు చెందిన మహారాష్ట్ర సభ్యులు న్యాయ వ్యవహారాలమంత్రి శ్రీ హెచ్. వి. పటాస్కర్ యింటిలో నేడు మూడు గంటలపాటు సమావేశమై బొంబాయి రాజధానిగా సంయుక్తమహారాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలనే అభ్యర్థనను పునశ్చరణ చేస్తూ ప్రధానిపై మేరకు ఒక మెమోరాండంను సమర్పించడానికి నిశ్చయించారు.

బెల్గాం తదితర వివాద ప్రాంతాల సరిహద్దుల పరిష్కారానికి ఒక సరిహద్దుసంఘాన్ని నియమించాలని కూడ ఈ మెమోరాండం కోరుతుందని తెలుస్తున్నది.

ఈ సమావేశంలో పాల్గొన్న వారిలో కేంద్ర వ్యవసాయమంత్రి డా॥ పంజాబ్‌రావు దేశ్‌ముఖ్, బొంబాయి రెవిన్యూమంత్రి శ్రీ వి. ఎన్. హిరేకూడ ఉన్నారు- మెమోరాండంను రూపొందించడానికి ఆరుగురు సభ్యులుగల ఉపసంఘాన్ని నియమించడం జరిగింది. ఆ ఉపసంఘం నేటిరాత్రియే ఆమెమోరాండంను రూపొందిస్తుంది.

ఈ ఉపసంఘ సభ్యులు డా॥ పంజాబ్‌రావు దేశ్‌ముఖ్, శ్రీ బి. ఎం. గుప్త, స్వామి రామానంద తీర్థ, జి. ఎస్. అల్టేకర్, ఆర్. ఎం. దేశ్‌ముఖ్, రాఘవేంద్రరావు దిఘాన్.

ఆర్థికమంత్రి శ్రీ సి. డి. దేశ్‌ముఖ్, కేంద్ర పునరావాసశాఖ ఉపమంత్రి శ్రీ కె. కె. భోస్లేమాత్రం యీ సమావేశంలో పాల్గొనలేదు.

పశ్చిమబంగళవారం, బుధవారంలకు సంకల్పించబడిన రెండురోజుల సత్యాగ్రహానికి ఏర్పాట్లను రూపొందించడానికి సంయుక్త మహారాష్ట్ర సమితి కార్యవర్గం రేపు యిక్కడ సమావేశము అవుతున్నది.

సమితి నాయకులు శ్రీ ఎస్. ఎం. జోషి వివిధపత్రికలలో ముద్రిస్తూ పూనా మునిసిపల్ కార్పొరేషన్ స్థాయీసంఘాధ్యక్షుడు శ్రీ పి. రాలి నాయకత్వంలోని మందిన సత్యాగ్రహులు లోకసభ రాష్ట్రాలపునర్విభజన బిల్లుపై చర్చను ప్రారంభించనున్న మంగళవారంనాడు పార్లమెంటు హౌస్‌కు వస్తారని అన్నారు. ఈ సత్యాగ్రహులలో ప్రజాసోషలిస్టు, కమ్యూనిస్టుపార్టీలకు చెందిన స్త్రీలు వుంటారు.

సమితి కార్యవర్గ సభ్యులు, సత్యాగ్రహులు రేపు పార్లమెంటులోని మహారాష్ట్ర సభ్యుల్ని కలుసుకొని సమితి ఉద్దేశించిన కార్యక్రమాన్ని వివరిస్తారని తెలుస్తున్నది.

.....

కార్మిక సంఘాల వివాదాలు

కార్మికుని ఆత్మహత్యకు కారణమైన వైనం

అహ్మదాబాద్, ఏప్రిల్ 22

కార్మిక సంఘాల మధ్య ఒక పరిష్కారాన్ని సాధించడంలో విఫలమైన ఒక కూలీ నాయకుడు నిన్న ఆత్మహత్య చేసుకొన్నాడు.

భిఖాభాయ్ గిరిహర్ జాన్ అనే కూలీ నాయకుడు కార్మిక పక్షాల తగవును పరిష్కరించడానికి శక్తికొలదీ కృషి చేసి, అది ఫలించక పోయేసరికి బట్టలపై కిరసనాయిలు పోసుకొని ఆత్మహత్య చేసుకొన్నాడు.

నూతన అనుభవం!

బొంబాయి, ఏప్రిల్ 22

ప్రధానిగారు నేడు కొత్త అనుభవం పొందారు. చాల దూరంనుండి సుమారు రెండు లక్షలమంది ప్రజలు ప్రధాని ప్రసంగాన్ని వినడానికి వచ్చారు. కాని ఆయన ప్రసంగాన్ని ప్రారంభించేసరికి వారు వినలేదు.

ప్రశాంతంగా ఉండవలసిందిగా పావుగంటపాటు ప్రధాని నెహ్రూకోరారు. కాని ప్రజలు ప్రధానిని దగ్గరనుండి చూడగోరి వేదికవరకూ వచ్చారు. ఎంతకీ వారు వినకపోవడం చేత శ్రీ నెహ్రూ క్రిందికి దిగివచ్చి ప్రజలమధ్యకు వచ్చేసరికి ప్రజాసమూహం ప్రశాంతంగామారింది. శ్రీనెహ్రూ ఐదునిముషాలపాటు మాట్లాడేసరికే తిరిగి కలత ప్రారంభమైనది. ప్రశాంతంగా ఉండవలసిందిగా ఆయన తిరిగి ప్రజల్ని కోరారు. కాని ఫలితం కలగలేదు. అప్పుడాయన ప్రజాసమూహాన్ని గమనిస్తూ 10 నిమిషాలు విగ్రహంవలె కూర్చుండిపోయారు. అప్పుడు రాష్ట్రగవర్నర్ శ్రీ ఆర్-ఆర్- దివాకర్ ప్రజలు సరిగా ప్రవర్తించకుంటే ప్రధాని వెళ్ళిపోతారని చెప్పారు. వెంటనే ప్రజలలో ప్రశాంతత తలెత్తినది. ప్రధాని ప్రసంగించారు.

ఎరువుల ఉపయోగంతో పంట నాల్గురెట్లవుతుంది

భారత ప్రభుత్వ ఎరువులసలహాదారుడు రాబర్ట్ ఈంగల్ వివరణ

(స్వకీయ విలేకరి)

హైదరాబాద్, ఏప్రిల్ 22

భారతప్రభుత్వ ఫెర్టిలైజర్ సలహాదారుడు మిస్టర్ రాబర్టు హెచ్, ఈంగల్ నేటిసాయంత్రం రిట్జిహోటల్‌లో వ్యవసాయశాఖ ఉద్యోగుల సమావేశంలో ప్రసంగిస్తూ ఎరువుల మూలంగా పంటను నాలుగు రెట్లెక్కువ చేయవచ్చునన్నారు

నేడు చేయవలసింది తమకు తెలిసినదానిని అమలుజరపడమని ఆయన అన్నారు- వ్యవసాయశాస్త్రం, పరిశోధనకు సంబంధించిన సమాచారమంతా తమవద్దగలదని ఆయనవివరించారు. భూసారం క్రమేణా తగ్గిపోతుంది. ఈలోటును భర్తీచేయడానికి ఎరువుల్ని ఉపయోగించితీరాలి.

"ఇంతకుముందు భూసారాన్ని అభివృద్ధి చేయడానికి సూపర్ ఫాస్ఫేట్ మాత్రమే అవసరమని భావించబడింది. ఆతరువాత నేలను శక్తవంతంచేసి, దాని ఫలదీకరణ శక్తిని పెంపొందించడానికి నత్రజని, పొటాష్‌కూడ అవసరమని కనుగొనబడింది" అనిఆయనన్నారు.

అధికోత్పత్తికి ఎరువుల వాడకాన్ని గురించి కర్షకులకు విజ్ఞానాన్ని గరపడంలో భారత ఎరువులసంఘం చేస్తున్నకృషిని ఈంగల్ అభినందించారు.

భారత ఎరువులసంఘఅధ్యక్షుడు శ్రీ ఎ. హెచ్. రహమతుల్లా ఈంగల్‌ను పరిచయంచేస్తూ సంఘ ఆశయాలు, కార్యక్రమాన్ని గురించి ముద్రపటించారు. త్వరలో హైదరాబాద్‌లో నేలపరీక్షకు లేబరేటరీలు కొల్పబడుతుందని ఆయన చెల్లడించారు.

వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ జగజ్జీవన్‌బాబూ కూడా ప్రసంగిస్తూ ఉత్పత్తిని పెంపొందించడానికి ఎరువుల ఆవశ్యకతను వివరించారు. శ్రీ మనూద్ వందన సమర్పణం చేశారు.

అమెరికాలో ఎరువుల ఉపయోగంపై ఒకడాక్యుమెంటరీ ఫిల్ము ప్రదర్శించబడింది.

నెహ్రూను ప్రధానిని చేసిందెవరు?

అమూయి, ఏప్రిల్ 22

"భారత ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూను ఎవరుతయారు చేశారు?"

శ్రీ నెహ్రూయే నేటిఉదయం 2 లక్షలమంది ప్రజలుహాజరైన బ్రహ్మాండమైన బహిరంగ సభలో ఈప్రశ్నను వేసి తానే సమాధానంచెప్పారు.

"నా తండ్రిమాత్రం కాదు. నన్నుప్రధానిగా ఎంచుకొన్న ఈ దేశప్రజలే" అనిఆయనన్నారు.

ఇండియా ఏపౌరుడైనా దేశానికి రాష్ట్రపతి లేక ప్రధాని కావచ్చునని పేర్కొన్నతరువాత శ్రీనెహ్రూపై విషయంచెప్పారు.

"డా॥ రాజేంద్రప్రసాద్ రాష్ట్రపతి కావడానికి కారణం మరేదీకాదు, ఆయన సమర్థత, గొప్పదనమే" అని శ్రీ నెహ్రూ అన్నారు- ఇండియాలో అందరికీ సమానఅవకాశం ఉన్నదనీ, మనిషికీ మనిషికీ వ్యత్యాసం లేదనీ శ్రీ నెహ్రూఅన్నారు.

హిందూ రాష్ట్ర భావం వెర్రితనం

ప్రధాని నెహ్రూ వివరణ

ముజఫర్‌పూర్ ఏప్రిల్, 22

ప్రధాని నెహ్రూ నిన్నయిక్కడి ఇంజనీరింగ్ కళాశాలకు శంకుస్థాపన చేస్తూ "హిందూరాష్ట్ర" భావం వెర్రితనంతో కూడినదని త్రోసిపుచ్చారు. పాకిస్తాన్‌లో కంటె అధిక సంఖ్యాకులైన ముస్లింలు యిక్కడ నివశిస్తున్నారని ఆయన అన్నారు. "మనం యితరుల్ని గౌరవించలేకపోతే మన దేశము పరిణామస్వామిగం కాలేదు" అని ఆయనన్నారు.

"ముస్లింలు ఇండియాను మాతృదేశం చేసుకొన్నారు. ఇతరులకువలె నేనన్ని హక్కులూ, సౌకర్యాలను పొందే హక్కు వారికున్నది".

రాష్ట్రీయ, కుల, మతతత్వాలను విడనాడవలసిందిగా శ్రీ నెహ్రూ ప్రజలకు ఉద్బోధించారు.

ఉత్పత్తిని పెంపొందించి దేశ సౌభాగ్యానికిదోహదంచేయండి

భారత ప్రజలకు ప్రధాని జవహర్లాల్ నెహ్రూ పిలుపు

అమూయి, ఏప్రిల్ 22

పంట చేలలోనూ, కార్మాగారాలలోనూ అధికోత్పత్తిని సాధించవలసిందిగా భారత ప్రధాని శ్రీ జవహర్లాల్ నెహ్రూ నేడు యిక్కడొక బ్రహ్మాండమైన బహిరంగసభలో ప్రసంగిస్తూ దేశస్తులకు విజ్ఞప్తి చేశారు.

సుంఘీర్ జిల్లాలోని ఈ పట్టణంలో జరిగిన ఈ సభకు సుమారు 2 లక్షలమంది ప్రజలు హాజరైనారు. ప్రధాని తన ప్రసంగంలో ప్రజలు సహకార కృషిచేస్తే దేశసంపదను పెంపొందించడం కష్టంకాదని ప్రధాని అన్నారు- ఈ విధంగా పెంపొందించబడిన దేశసంపద వారి మధ్య సమంగా పంపిణీ చేయబడుతుందని ఆయన హామీ యిచ్చారు.

ప్రధానిగారు పాట్నానుండి ప్రత్యేక రైలులో నేటి ఉదయం యిక్కడికి వచ్చారు. మొత్తం బీహార్ రాష్ట్రంలోని అన్ని గ్రామపంచాయితీలనుండి ఎన్నుకోబడిన బీహార్ రాష్ట్ర గ్రామపంచాయితీ పరిషత్తుకు ప్రారంభోత్సవం చేయడానికి ఆయన అంతకు ముందు ముజఫర్‌పూర్ నుండివిమానంలో పాట్నా వచ్చారు.

భారతదేశంలో అందరికీ సమాన అవకాశమున్నదని పనిచేయడానికి తగిన అవకాశమున్నదని ఆయనన్నారు. ప్రజలు కష్టించి పనిచేస్తే దారిద్ర్యపీడ తొలగిపోగలదని ఆయనన్నారు.

ప్రధానిగారు కులతత్వాన్ని విమర్శిస్తూ మనిషికీ, మనిషికీ వ్యత్యాసంలేకుండాచూడటమే పంచాయితీ ప్రభుత్వ కర్తవ్యమన్నారు. అందరి పట్లా సమాదరణ అవసరం. భారతదేశంనుండి ఈ దురలవాటును తొలగించకుంటే అది తన ఆశయాన్ని సాధించే అవకాశ ముండదు.

ఐక్యత అవసరాన్ని ప్రస్తావించి ఒక దేశానికి ప్రజల ఐక్యత గొప్పబలాన్ని కల్గిస్తుందని, ఐక్యంగా నున్న ప్రజలు ఏమి సాధించగలరో మహాత్మాగాంధీ మనకు బోధించారనీ శ్రీ నెహ్రూ అన్నారు- 70 ఏళ్ళనుండి పనిచేస్తున్న కాంగ్రెసు ప్రజలసంస్థ- అది నేడు దేశంలో మహోన్నతమైన శక్తిని కలిగివున్నది.

దేశం త్వరితగతిని మార్పుచెందుతున్నదనీ, సత్వర అభివృద్ధిని గాంచుతున్నదని శ్రీ నెహ్రూ అన్నారు. కాని యింకా జరగవలసింది ఎంతో వుంది. ప్రజలలో ప్రతి ఒక్కరికైనా అందరి సౌభాగ్యమనే అంతిమాశయాన్ని సాధించాలనే కాంక్షత వుంది. ఈ సమరంలో స్వాతంత్ర్య పోరాటం ప్రథమదశ. స్వాతంత్ర్యాన్ని సాధించిన తరువాత ఈ సమరంలోని రెండవదశ ప్రారంభమైనది. అదే దేశ సర్వతోముఖాభివృద్ధికి కృషి. ఈ సౌభాగ్యం కేంద్రంలోని లేక రాష్ట్రాలలోని ప్రభుత్వాలు కేవలం శాసనాలను చేయడంవలనగాక అందరి సమష్టి కృషివలనా సాధించబడుతుంది.

భారతదేశం బీద దేశంకాదు. ప్రజలుమాత్రమే బీదవారు. ప్రభుత్వంయొక్క మొదటి కర్తవ్యం ప్రజలనుండి దారిద్ర్యాన్ని పారద్రోలడంకాని యిదికూడ ఒక్క ప్రభుత్వంతోనే అయ్యేది కాదు- ప్రజలుకూడ తమ అభివృద్ధికి కష్టించి పనిచేయాలి.

బయటి ప్రపంచం భారతదేశాన్ని అత్యంత గౌరవభావంతో చూస్తున్నది. అది గాంధీజీ దేశం కావడమే దీనికి కారణం, ఐక్యత, శాంతితో పనిచేయవలసిందిగా ఆయన ప్రజల్ని కోరారు. మనలో మనమే కొట్లాడుకుంటే ప్రపంచం మనల్ని క్రిందియాపు చూస్తుందని ఆయనన్నారు. అధికోత్పత్తిని సాధించేటట్లు కష్టించి పనిచేయవలసిందిగా ప్రధానినెహ్రూ ప్రజల్ని కోరారు. కష్టించి పనిచేయడం మాత్రమే దేశ సంపదను పెంపొందించగలదు- సంపద అభివృద్ధితోపాటు సౌభాగ్యం పెంపొందుతుంది.

దేశ రాజ్యాంగము మనిషికీ మనిషికీ, లేక స్త్రీకి, పురుషునికీ మధ్య వ్యత్యాసాన్ని గుర్తించదని ఆయనన్నారు. అందరికీ సమాన అవకాశాలున్నవి. భారతదేశంలో మనకు ఒక మహిళా గవర్నరు ఉండేది- మనకు మహిళా రాయబారి వుంది. ఉన్నత పదవికి కావలసిన సమర్థత వుంటే, ఎవరైనా రాష్ట్రానికి అధినేత కావచ్చు. భారతీయులు ఉద్యోగాన్వేషణకు విదేశాలకు వెళ్ళడానికి ఆయన విచారాన్ని వెలిబుచ్చారు. బర్మా తదితర విదేశాలలో భారతీయులు పని చేయడాన్ని తాను చూచానని నెహ్రూ అన్నారు. ఈ దేశంలోని పొలాలలో కర్మాగారాలలో యితర చోట్ల పని చేయడానికి తగు అవకాశ మున్నదని ఆయనన్నారు.

ఆయన ప్రథమ పంచవర్ష ప్రణాళికను ప్రస్తావించి ఆ ప్రణాళికా కాలములో ఏమి సాధించబడిందో వివరించారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళికను ప్రస్తావించి అది ఎక్కువ పనిని కల్పించగలదన్నారు.

పాకిస్తాన్‌తో మైత్రికి ఇండియా సర్వత్రా సిద్ధమే

పొరుగుదేశాలమధ్య సంబంధాలు బెడిసినందుకు నెహ్రూ విచారం

పాట్నా, ఏప్రిల్ 22

భారత ప్రధాని నెహ్రూ నేడిక్కడొక బహిరంగసభలో ప్రసంగిస్తూ పాకిస్తాన్‌పట్ల భారతదేశానికి ఎన్నడూ వ్యతిరేకభావం లేదని, తన పొరుగుదేశంతో మైత్రిని నల్పడానికి ఎన్నడూ సిద్ధంగా వుంటుందని పునరుద్ఘాటించారు. కాశ్మీర్ సమస్యపై ఉభయదేశాలమధ్య సంబంధాలు బెడిసిపోవడం చాల విచారకరమైన విషయమని ఆయనన్నారు.

ఈ వ్యవహారాలకు పాకిస్తాన్ నాయకత్వమే కారణమని శ్రీ నెహ్రూ ఉద్ఘాటించారు. మరుగు భారతీయులే అయిన పాకిస్తాన్ ప్రజలు మన స్వాతంత్ర్య పోరాటములో ప్రముఖ పాత్రను వహించారని ఆయనన్నారు. ఇండియానుండి పాకిస్తాన్‌ను వేరుపరిచినప్పుడు అధినేతలుగానున్న పాకిస్తాన్ ముస్లిం లీగ్ నాయకులు బ్రిటిష్‌వారు ఇండియాను విడిచిపోవడాన్ని వ్యతిరేకించారు. అయితే స్వాతంత్ర్య పోరాటంలో ఎనలేని త్యాగంచేసిన నాయకులుకూడా ఉన్నారు- అందు ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ ఒకరు. అతడు చేసినత్యాగం అనమానమైనది.

ప్రస్తుత పాకిస్తాన్ పాలకులు బ్రిటిష్ పాలనలో భారత ప్రభుత్వ ఉద్యోగాలలో ఉండి కార్యాలయాలలో పెరిగినవారు.

ప్రధాని నెహ్రూ తన ప్రసంగములో అణుశక్తి, హైడ్రోజన్ బాంబు నిరాయుధీకరణ, ద్వితీయ పంచవర్ష ప్రణాళిక, రాష్ట్రాల పునర్విభజనం మున్నగు అనేక అంశాలను ప్రస్తావించారు.

ప్రపంచం అణుశక్తిలో నూతన శక్తిని కనుగొన్నదని, ఇది ప్రపంచంలో విప్లవాన్ని తెచ్చినదని శ్రీ నెహ్రూ అన్నారు. అణుశక్తి నాశనశక్తి దృష్ట్యా నిరాయుధీకరణ ప్రాముఖ్యము హెచ్చినదని ఆయనన్నారు.

మరో ప్రపంచ యుద్ధంవచ్చే అవకాశం లేదని ఆయనన్నారు. ప్రపంచయుద్ధమే- రష్యా, అమెరికాలమధ్య-వస్తే ఏవర్గమూ విజయం పొందటంలేక పరాజయం చెందటం అనే ప్రశ్న ఉండదు. మొత్తం ప్రపంచం నాశనమైపోతుంది.

రాష్ట్రాల పునర్విభజన కమీషన్ సిఫార్సులు వెలువడిన తరువాత దేశంలోని వివిధ ప్రదేశాలలో [illegible] సత్యాగ్రహోద్యమాల [illegible] ప్రధాని విచారాన్ని వెలిబుచ్చారు. [illegible] యిది సరియైన సరిష్కార మార్గం కాదన్నారు. తాను బిహార్‌లోని అనేక అంశాలకు వ్యతిరేకినని, అయితే మరిన్ని వివాదాలను రెచ్చగొట్టడం యిష్టంలేక పొరపడ్డానని శ్రీ నెహ్రూ అన్నారు.

1 10 నిమిషాలపాటు ప్రసంగించిన శ్రీనెహ్రూ ప్రసంగం చివరలోనే పాకిస్తాన్ విషయాన్ని ప్రస్తావించి ఇండియా తనఆర్థికవ్యవస్థను సమీకరించుకొనడానికి శక్తికొలదీ ప్రయత్నిస్తుండగా పాకిస్తాన్ బాగ్దాద్ కూటమి, సీటో మున్నగు వాటిద్వారా పశ్చిమ దేశాలవైపు చూస్తున్నదని ఆయనన్నారు. అది అమెరికా ఆయుధాల్ని ఉచితంగా పొందుతూయితరసహాయాలనుగైకొంటున్నది, ఇండియాకూడా అమెరికా, రష్యాలనుండి సహాయాన్ని పొందుతున్నది, అయితేతనసహాయం దాని ఆర్థికవ్యవస్థను పటిష్ఠంచేయడానికే వినియోగించబడుతుంది.

నేటి మనుష్యుల్ని వాటిలోనిదిక్కుల్ని వాటిలోనిచిక్కులను అవగాహన చేసుకొనవలసిందిగా ప్రధాని నెహ్రూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు-

అణుశక్తి 20 శతాబ్దంలో మరో విప్లవమనిఅన్నారు. అణుయుగంలో ప్రవేశిస్తున్నామని పేర్కొని ఆటంబాంబు దుష్ఫలితాలను ఆయన వివరించారు.

రాణితో సోవియట్ నాయకుల సమావేశం

ఎలిజబెత్, మార్గారెట్‌లకు బహుమతులు

లండన్, ఏప్రిల్ 22

సోవియట్ నాయకులు బుల్గానిన్, క్రుశ్చేవ్‌లు నేడు ఎలిజబెత్ రాణిని కలుసుకొన్నారు.

వారు నల్లని టోపీని, పట్టుతొత్తాలను ఆమెకు బహుకరించారు.

వారు మార్గారెట్ రాకుమారికి కూడ ఒక నల్లని ఖరీదైన కోటును తెచ్చారని, చక్కని ద్రాక్షసారాను బకింగ్‌హాం పేలస్‌కు పంపారని "సండే డిస్పాచ్" పత్రిక పేర్కొన్నది.



సంక్షేమకేంద్రాలు: బహుళార్థ సాధకాలు

కేంద్ర సాంఘిక సంక్షేమ మండలివారు యికముందు ప్రారంభించే సంక్షేమ విస్తరణ కార్యక్రమ కేంద్రాలన్నీ బహుళార్థ సాధకమైనవిగానే ఉంటాయి. అనగా యీ కేంద్రములు గర్భిణీస్త్రీల సంరక్షణ, పాల పంపకం లేదా వృత్తిశిక్షణ వంటి ఏదో ఒక అంశానికి మాత్రమే పరిమితమై ఉండవు. వయోజనులైన స్త్రీలకు తరగతులు, వృత్తిశిక్షణ, బాలల వినోద కార్యక్రమాలు. మాతా శిశు సహాయం, బాలబాలికలకు ప్రాతిపదిక విద్యవంటి వివిధ కార్యక్రమాలు యీ కేంద్రాలలో యికనుంచీ నిర్వహించబడుతాయి.

ఈ కేంద్రాలలో మామూలుగా జీతాలు పుచ్చుకొని పని చేసే కార్యకర్తలు ముగ్గురేసి ఉంటారు. ఒకరు, సర్వతోముఖ సంక్షేమ కార్యకర్త లేదా గ్రామసేవిక; మరొకరు, మంత్రసాని; యింకొకరు వృత్తి ఉపాధ్యాయుడు. ప్రతి కేంద్రంలోనూ యీ మూడు తరహాల కార్యకర్తలు ఉంటారనే ఊహతో కేంద్రమండలి ఈ ప్రాజెక్టుకు ఒక నమూనా ఆయవ్యయ అంచనాల పట్టికను తయారుచేసింది.

దేశంలో ఇప్పుడు మొత్తం 28 రాష్ట్రాలలో 292సంక్షేమవిస్తరణ కార్యక్రమాలు అమలులో ఉన్నాయి. ఈ కార్యక్రమ ప్రాంతాలలో మొత్తం 1400 కేంద్రాలలో సుమారు 2,000 మంది కార్యకర్తలు పని చేస్తున్నారు. వీటిలో 1100 కేంద్రాలు బహుళార్థ సాధకాలు.

సుశిక్షితులైన కార్యకర్తలు లభ్యమయే పక్షంలోనే ద్వితీయ ప్రణాళిక క్రింద కేంద్రమండలి క్రొత్త సంక్షేమ పథకాలను మంజూరు చేయదలచింది.

సంక్షేమ కార్యకలాపాల పట్ల ప్రజల ఉత్సాహం

ఢిల్లీ రాష్ట్రంలో ఇటీవల బెహర్పూర్‌గ్రామంలోనూ, కంజవాలా గ్రామంలోనూ సంక్షేమ విస్తరణ పథకాలను ప్రారంభించడంతో రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ కార్యకలాపాలకు అపూర్వమైన ప్రోత్సాహం లభించింది. ఈ రెండు కేంద్రాలు బహుళప్రయోజనాలను సాధించడానికి ఉద్దేశించబడినవే. రెండింటిలోనూ మహిళల సంక్షేమము, బాలబాలికల సంక్షేమానికి సంబంధించిన కార్యకలాపాలు నిర్వహించబడుతాయి

పైచెప్పిన రెండు గ్రామాలలో సంక్షేమ విస్తరణ పథకాల ప్రారంభోత్సవ సందర్భాన అసంఖ్యాకంగా స్త్రీలు, శిశువులు గుమిగూడారు. వారి వెల్లివిరిసిన ఉత్సాహం వర్ణనాతీతం. సౌకర్యాలు తమ లోగిట్లోనే ఏర్పాటు చేయబడుతున్నప్పుడు తాము కూడా ఆ కార్యక్రమాలలో భాగస్వామ్యం వహించి పని చేయడం తమ ధర్మమని గ్రామీణులు క్రమంగా గుర్తిస్తున్నారు.

ఇటీవల వరదలవల్ల దెబ్బతిన్న బెహర్పూర్ కేంద్రంలో గ్రామీణులు సంక్షేమ విస్తరణ కేంద్రానికి నివేశన స్థలం, ఒక కట్టడం, పాఠశాలకు విడిగా ఒక కట్టడం తామై విరాళంగా యిచ్చారు.

ఈ కేంద్రాన్ని ప్రారంభిస్తూ, రాజకుమారి అమృత్‌కౌర్, గ్రామీణులు పరిశుభ్రతను అలవర్చుకోవాలని నొక్కి చెప్పారు. కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ఢేబర్ కంజవాలా ప్రాజెక్టు కేంద్రాన్ని ప్రారంభిస్తూ, సంక్షేమ కార్యక్రమాలు ఉత్తేజంకలిగించేసూర్యకిరణాల వంటివని, తమ గృహప్రాంగణాలలో ఏర్పాటు చేయబడుతున్న యీ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవలసిందని, ఉద్బోధించారు.

స్వచ్ఛంద సంస్థల సహాయం

సంక్షేమ విస్తరణ ప్రాజెక్టులలో కొన్ని సుప్రతిష్ఠితమైన అఖిల భారత, ప్రాంతీయ స్థానిక స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని కూడా స్వీకరించాలని కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి చేసిన నిర్ణయం ఎంతో ముఖ్యమైనది. కొన్ని రాష్ట్రాలలో సాంఘిక సంక్షేమ పథకాలను తాము నిర్వహించగోరుతున్నామని కస్తూర్బా గాంధి జాతీయ స్మారక నిధివారు, భారత ఆదిమ జాతిసంఘం, భారత్‌సేవక్ సమాజం మొదలైన సంస్థలు తమ అభిమతాన్ని వెలిబుచ్చిన కారణంగా కేంద్ర మండలి యీ నిర్ణయం చేసింది.

ఏ రాష్ట్రంలోను ఒక స్వచ్ఛంద సంస్థకు ఒక ప్రాజెక్టుకుమించి అప్పగించకూడదనీ, యీ విధంగా ప్రతి రాష్ట్రంలోను స్వచ్ఛంద సంస్థల పరంగా ఎన్ని ప్రాజెక్టులను నిర్వహించాలో ముందుగానే నిర్ణయించబడుతుందనీ, కేంద్ర మండలి తెలియజేసింది. ప్రాజెక్టు నిర్వహణ సంఘంలో ఆ ప్రాజెక్టును నిర్వహించే స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మాత్రమే సభ్యులుగా ఉంటారు. ఈసంఘాలు కేంద్రమండలి అజమాయిషీ కింద పనిచేస్తూ ఉంటాయి.

నిర్వాసిత విద్యార్థులకు జాతీయ క్రమశిక్షణ పథకాలు

1954 లో పునరుద్ధరణశాఖవారు ప్రారంభించిన నిర్వాసిత విద్యార్థుల జాతీయ క్రమశిక్షణ పథకం కింద 50,000 మందికి పైగా నిర్వాసిత విద్యార్థులకు సౌభ్రాత్రం అలవరచి పౌర విధులలో శిక్షణ యివ్వడానికి ప్రత్యేకంగా శిక్షణ పొందిన 125 మంది ఉపాధ్యాయులు నియమించబడ్డారు. ఢిల్లీ, పంజాబు, పెప్సూ, బొంబాయి, సౌరాష్ట్రాలలోనూ, ఇటీవల పశ్చిమ బెంగాలులోను అనేక పాఠశాలల్లో యీ పథకం ప్రవేశపెట్టబడింది. మాజీ భారత జాతీయ సైనికులను లేదా మాజీ సైనికులను ఉపాధ్యాయులుగా నియమించడమైంది.

అభ్యాస శిక్షణతోపాటు అధ్యయన శిక్షణ కూడా యివ్వబడుతుంది. ద్వితీయ ప్రణాళికకింద యింకా అనేక విద్యా సంస్థలకు యీ కార్యక్రమం విస్తరింపజేయబడుతుంది.

షెడ్యూల్డు తరగతుల శ్రేయస్సు

షెడ్యూల్డు తరగతులు, షెడ్యూల్డు జాతులు, యితర వెనుకబడిన తరగతుల సంక్షేమం నిమిత్తం తొలిపంచవర్ష ప్రణాళిక కింద 39 కోట్ల రూపాయలు కేటాయించబడింది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వాలకు గ్రాంట్ల రూపంగా 19 కోట్లు మంజూరు చేయబడింది. ఇందులో షెడ్యూల్డుజాతులు షెడ్యూల్డు ప్రాంతాల అభివృద్ధి కోసం 15 కోట్ల రూపాయలు, అస్పృశ్యతా నివారణనిమిత్తము, మాజీ నేరస్థ జాతులు, యితర వెనుకబడిన తరగతుల సంక్షేమం నిమిత్తము 4 కోట్ల రూపాయలు వెచ్చించబడింది.

ద్వితీయ ప్రణాళికలో ఉమ్మడి మంచినీటి బావులు, ఉమ్మడి వసతి గృహాలు, సమాజ కేంద్రాలు, ప్రచారం మొదలైనవాటి ద్వారా అస్పృశ్యతా నివారణ కోసమూ, ఆర్థిక అభివృద్ధికోసమూ, చేతివృత్తులలోను, కళలలోను శిక్షణ నిమిత్తము ఎక్కువగా కృషి చేయడం జరుగుతుంది. ఉచిత వేతనాల ద్వారా ఇదివరకువలెనే మున్ముందు కూడా విద్యాసౌకర్యాలు ఏర్పాటుచేయబడుతాయి. ద్వితీయ ప్రణాళిక కింద వీటి సౌకర్యార్థం ప్రత్యేక గృహనిర్మాణ పథకం కూడా అమలు జరుపబడుతుంది.

ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం

దేశంలో ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం త్వరలోనే మరో 22 కేంద్రాలకు విస్తరింపజేయబడుతుంది.

ఇందువల్ల అదనంగా 85,000 మంది ఉద్యోగులకు భీమా సౌకర్యాలు లభిస్తాయి. రాజస్థాన్‌లో 7, మధ్యప్రదేశ్‌లో 4, సౌరాష్ట్రలో 6, తిరువాన్కూర్-కొచ్చిన్‌లో 5, కొత్త కేంద్రాలు ఏర్పాటు అయాయి.

ప్రస్తుతం 31 కేంద్రాలలో 10న్నర లక్షల ఉద్యోగులకు యీ పథకం వర్తిస్తోంది. అసలు యీ పథకం 1951 ఫిబ్రవరిలో ప్రారంభించబడింది; 20 మందికి తక్కువగానిసిబ్బందిని నియమించేటటువంటిన్నీ విద్యుత్తుతోనడిచేటటువంటిన్నీ, ఫ్యాక్టరీలకు దీనిని వర్తింప జేయవచ్చును. నెలకు 400 రూ. వరకు జీతం తెచ్చుకునే అందరూ ఇందులో చేరవచ్చును.

ఇండియాలో యీ పథకాన్ని మొత్తం ఎంతమంది ఉద్యోగులకు వర్తింప చేయడానికి వీలు ఉందో అంతమందికీ ఇది 1958 లోగా విస్తరింపజేయబడుతుంది. అందువల్ల నిర్వహణ వ్యయం, మొత్తం చందా ఆదాయంలో నూటికి 8 వంతులకు తగ్గిపోతుంది. యీ విధంగా ఆదా చేసిన డబ్బుతో ఉద్యోగులకు సౌకర్యాలను అభివృద్ధి చేయడమౌతుంది.

మీకు తెలియునా?

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

ప్రథమప్రణాళికాకాలములో భారతదేశములో తయారైన వస్తువులను 63అంతర్జాతీయ ప్రదర్శనలలో ప్రదర్శించడం జరిగింది.

ద్వితీయ ప్రణాళిక క్రింద ఉప్పు ఉత్పత్తి 8 కోట్ల 50 లక్షల మణుగుల నుంచి 10 కోట్ల మణుగులకు పెరుగుతుంది.

ఇజ్జత్ నగర్‌లోని రైల్వే మరమ్మతు కర్మాగారం సుమారు 1 కోటి 86 లక్షల రూ. ల్ఖర్చుతో పునర్నిర్మించబడుతుంది.

దేశంలో ఏటా 1.2 కోట్ల రూ. విలువచేసే 200,000 మణుగుల ద్రాక్ష ఉత్పత్తి అవుతోందని అంచనా వేయబడింది.

ప్రకటన

ఈ క్రింద సూచించిన ప్రకారము తమ స్వంత బాధ్యతపై గోలకొండపత్రికను విక్రయించుటకు మా ఏజంట్లుగా నియమించినాము.

శ్రీ జి. వీరభద్రం గారు ఇల్లందు.
శ్రీ సి. హెచ్. జనార్దన్ గారు బెల్లంపల్లి.
శ్రీ కందకట రాంనర్సయ్య గారు కొత్తగూడెం.
శ్రీ కే. నాగేశ్వరరావు గారు సూర్యాపేట.
శ్రీ ఆర్. వెంకటేశ్వరరావు గారు మధిర.
శ్రీ సర్దార్ సింహా గారు సదాశివపేట.
శ్రీ ఎన్. ఆర్. లింగమయ్య గారు కల్వకుర్తి.
శ్రీ ఎ. నర్సింలు గారు కర్నూలు.

మేనేజరు
గోలకొండ పత్రిక.

నగ్నసత్యం... -యథార్థవాది

నిన్నటి దినపత్రిక ఒకటి హైదరాబాదు తెలుగు దినపత్రిక యొక్క సంపాదకీయంలో 'ధరల పెరుగుదలను గురించి మెదడుకు మేత కలిగించే వ్యాసమొకటి లభ్యమైనది. అందు ఆహారధాన్యాల ధర పెరుగుదల విషయంలో ప్రభుత్వం-అందు ముఖ్యంగా ఆహార శాఖా మంత్రి డా॥ చెన్నారెడ్డిగారు అవలంబించిన చర్యలను స్థూల రూపంగా విమర్శించడం జరిగింది. తత్ వ్యాసస్వరూపాన్ని సూక్ష్మంగా పరిశీలించి నగ్నసత్యాన్ని లోకప్రచారం చేయడమే ధర్మమని యథార్థ వాది సంకల్పిస్తున్నాడు.

విషయోపక్రమణకు ముందు మంత్రిగారిచే నడుపబడి, సంపాదకీయంలో ప్రతిబింబించబడిన వచన సముదాయాన్ని మీదృష్టికి తెస్తాను. "నేడు హైద్రాబాదులోనే కాక దేశమంతటా ధరలు పెరగడం జరిగింది. ధరలు పెరగడానికి కారణం క్రిందటి సంవత్సరం కంటె యీ సంవత్సరం పంట తక్కువగా వుండింది." పైవచనంలో గల అంతర్యాన్ని లేక అంతరార్థాన్ని విచక్షణా పరులెవరూ ధ్వనిగర్భితంగా గాని, లేక మంత్రిగారివంతైనభిప్రాయాన్ని ప్రతిబింబించునట్లు అన్వయం చేసుకొనసాహసించరు. పైవాక్యాలు కేవలం యీనాడు భారత దేశంలో ఆహార ధాన్యాల హెచ్చు ధరల వ్యవస్థనే సూచిస్తాయి. యీవిషయాన్ని కేవలము చెన్నారెడ్డిగారేకాదు, కేంద్ర ఆహార శాఖామాత్యులు కూడా పాతికరోజుల క్రితం వ్యక్తం చేశారన్న విషయం పాఠకులకు కొత్తగా దాగిన సత్యం కాదు.

ఇకపోతే, మార్కెట్టుధరల పెంపుదల విషయంలో ప్రభుత్వ విధానం సరియైనదికాదని సెలవిచ్చారు. అందుకు సమాధానంగా వారు వివరించిన కారణాలు యుక్తాయుక్త విధానాన్ని పాటించక పోవుటయే కాక, వారికి ఆర్థిక శాస్త్రంలో ఏమాత్రం ప్రవేశంలేదను విషయం కూడా ధ్రువపడుతుంది. సాధారణ ఆర్థిక శాస్త్ర విధానాన్ననుసరించి ధరలు పడిపోవుచున్నను లేక హెచ్చుస్థాయికి పురోగమిస్తున్నను ప్రభుత్వం మార్కెట్టులోగల అవసరధాన్యాలను తన హస్తగతంచేసుకుని, పరిస్థితులను, మార్కెట్టు గిట్టుబాట్లనుసరించి సమాజంలోగల ఏ తెగకు అధికనష్టం సంభవించకుండా ఒక ధరను నిర్ణయించడం జరుగుతుంది. ఇట్టిపద్ధతి దీర్ఘకాలం వరకు మార్కెట్టు ధరలను ఒకస్థాయి యందుంచుటకు ఉపయుక్తమౌతుంది. అనుస్యూతకాలంతో వ్యాపారస్తులు స్వీయాలాభాల దృష్ట్యా, సమయానుకూలంగా ధరలను తగ్గించడం జరుగవచ్చు. అట్టివారికృతి తెలువిధానాలకు లొంగి ప్రభుత్వం వారి స్థాయికి దిగి ధరలను తగ్గించబడమో, హెచ్చించబడమో జరిగించిన యెడల మార్కెట్టు ధరలే తారుమారైపోయి సామాన్య జనానికి ఇబ్బందికలగడం సహజం. యీఅంశాన్ని దృష్టియందుంచుకొనియే కాబోలు చెన్నారెడ్డిగారు "మార్కెట్టు ధర తక్కువైనా కంట్రోలు ధరను తగ్గించమన్న" యండవచ్చు..

ప్రభుత్వం అవలంబించు విధానాన్ని ఒక ఉపమానంతో పోల్చడం జరిగింది. అదిపూర్ణోపమానమో, లుప్తోపమానమో, నిరోపమానమో లేక నిందోపమానమో తెలియుట లేదు. అదికేవలం వ్యావకర్తకుగాను వైద్యంలోగల ఇంగితజ్ఞానాన్ని ప్రతిధ్వనింపజేస్తుందిగాని వారు ఆ ఉపమానంద్వారా సాధించదలచిన అర్థం ఏమాత్రం ధ్వనించడంలేదు.

భూగర్భంలోకి కృంగిపోతున్న గ్రామం హదీయా

మానవుని ఆ కార్యాలకు ప్రకృతి ప్రతిక్రియ

మానవుని ఆ కార్యాలకు ప్రకృతి సాధించిన ప్రతిక్రియ ఫలితంగా పెప్సూ రాష్ట్రంలోని హదీయా అనే గ్రామంలో మహోత్పాతం ఏర్పడింది. ఈ గ్రామంలోని ఎనిమిది వందల ఇళ్లలోనూ సుమారు వంద ఇళ్ళు విపరీతంగా బీటలువేసి భూగర్భంలోకి కృంగి పోయే స్థితిలోవున్నాయి. ఇందువల్ల ఆ గ్రామంలో నివసించే 5 వేల గ్రామస్థులలోనూ సుమారు 8 వందల మందికి మృత్యువు వాత పడే ప్రమాదం ఏర్పడింది.

దాదాపు మూడు శతాబ్దాలకు పూర్వం ఆ ప్రాంతంలో బందిపోటు దొంగలు నివసించేవారనీ, వారు తమ రక్షణార్థం త్రవ్వుకున్న రహస్య సొరంగాలపైతరువాత తరం వారు గృహాలు కట్టుకున్నందున ఆ గృహాలకు యీ ప్రమాదం ఏర్పడిందనీ భారత భూగర్భ పరిశోధన శాఖ వారు సాగించిన పరిశోధనల ఫలితంగా వెల్లడయింది.

ఈ ప్రమాదానికి సంబంధించిన సమాచారం 1955 లో ప్రభుత్వానికి చేరగానే, భారత భూగర్భ పరిశోధన శాఖకు చెందిన ఉద్యోగి డాక్టర్ జెఆగ్రా యీ విషయమై పరిశోధనలు ప్రారంభించాడు.

క్రీ. శ. 1667-1712 సంవత్సరాల మధ్య ఆ ప్రాంతంలో బందిపోటు దొంగలు నివసించే వారనీ, వారు ఆత్మరక్షణార్థం అక్కడ రహస్యంగా సొరంగాలు త్రవ్వుకున్నారని ఆ గ్రామకరణపు దస్త్రాలలో సాక్ష్యాధారాలు లభ్యమయ్యాయి.

ఇండియా-అమెరికాల సాంకేతిక సహకార కార్యక్రమంక్రింద భారతీయ వ్యాపార సంస్థలకు యింతవరకు మొత్తం 18 మంది నిపుణులు పంపబడ్డారు.

తెలుసుకోండి?

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

1955-56 లో ఇండియా ప్రభుత్వ దీపగృహశాఖవారు 22 లక్షల రూ లుఖర్చుతో ఒక క్రొత్త దీపగృహాల నిర్మాణం పూర్తి చేశారు. 2 లక్షలు ఖర్చుపెట్టి మరో 8 దీపగృహాలను అభివృద్ధి చేస్తున్నారు.

విదేశ వాణిజ్యంలో పాల్గొంటున్న భారతీయ నౌకా వ్యాపార కంపెనీల 1953 54లో సరుకుల రవాణా,ప్రయాణీకుల రవాణాల వల్ల మొత్తం 8 కోట్ల 59 లక్షలు ఆర్జించగా, 1954-55లో 10 కోట్ల 47 లక్షలు ఆర్జించాయి.

బొగ్గు ఉత్పత్తి ప్రాజెక్టుల నిమిత్తము, ఇండియా విదేశాలలో 60 డ్రిల్లింగు యంత్రాలకోసం ఆర్డర్లు యిచ్చినది.

ఇండియాలో సిమెంటు ఉత్పాదన శక్తిని 1960-61లోగా ఏడాదికి 49.3 లక్షల టన్నుల నుంచి 121.3 లక్షల టన్నులకు పెంచాలని సంకల్పించబడింది.

ద్వితీయ ప్రణాళిక క్రింద 40వేల మంది ఉపాధ్యాయులకు గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలలో శిక్షణ యివ్వబడుతుంది.

1947 మేలో ప్రవేశపెట్టబడిన బొగ్గు గనుల ప్రావిడెంట్‌ఫండు పథకంలో 8 లక్షల 20వేలమంది బొగ్గుగని పనివారు సభ్యులుగా చేరారు. 1956 ఫిబ్రవరినాటికి యీ నిధి 5.5 కోట్లకు పెరిగింది.

ఇండియాలో ఏటా 7 లేక 8 కోట్ల రూ.లు విలువచేసే 9 కోట్ల 50 లక్షల జతల పాదరక్షణ ఉత్పత్తి అవుతున్నాయని అంచనా వేయబడింది.

కొలంబో పథకంద్వారా 22 మంది విదేశీనిపుణుల సహాయం మనకు లభించింది; 1955-56 లో 129 మంది భారతీయులను విదేశాలకు శిక్షణ నిమిత్తం పంపడము జరిగింది

ఇండియాలో పంచదార చెరకు సరాసరిన ఎకరానికి 13 9 టన్నులు పండగా, తీవ్రతరమైన సేద్య విధానాలు అమలు జరుగుతున్న ప్రాంతాలలో 23పు టన్నులు పండుతోంది.

సిక్కిం, కచ్, ఆంధ్ర,త్రిపుర, మణిపూర్‌లలో రోడ్డు అభివృద్ధి కార్యక్రమాలకోసం ఇండియా ప్రభుత్వం 25,71,100 రూ.లు మంజూరు చేసింది.

స్థానిక పబ్లిక్‌వర్క్సు శాఖోద్యోగి పరిశోధనలు చేస్తుండగా ప్రస్తుత భూమట్టానికి 13 న్నర అడుగుల దిగువగా గాజులూ, కొన్ని ఎముకలూ కూడా దొరికాయి. గ్రామకరణపు దస్త్రాలలోని ఆధారాలను ఇవి ఇంకా బలపరుస్తున్నాయి.

భూగర్భంలో నిర్మించపడిన గోదాములపైన, లేదా ప్రాచీన కాలపు సొరంగాలపైన ఆ తరువాతి కాలపు ప్రజలు తెలియక ఇళ్లు కట్టుకున్నందున అవి నిట్టనిలువుగా భూగర్భంలోకి కృంగిపోయే ప్రమాదం ఏర్పడిందని డాక్టర్ జఆగ్రా తన నివేదికలో పేర్కొన్నారు.

గోలకొండ గ్రంథాలయం

పునర్నవం:

శ్రీ చాళరధి రచించిన గేయాల సంపుటి. దేశోద్ధారక గ్రంథమాల, హైద్రాబాద్‌వారి ప్రచురణ. వెల 1-60.

ఇదివరలో వివిధ పత్రికలలో ప్రచురింపబడ్డ శ్రీ చాళరధి గేయాలను దేశోద్ధారక గ్రంథమాలవారి వారు పుస్తకరూపంలో అందజేశారు. 'మననం' అనే శీర్షికతో రచయిత తననుగూర్చి స్వయంగా చేసుకున్న పరిచయానికి ఈసంపుటిలోని రచనలు చాలవరకు చిహ్నశాస్త్రయాలుగా తోస్తున్నాయి. ఈ గేయసంపుటిలో నాల్గురకాలఅనుభూతిచ్ఛాయలు గోచరిస్తాయి. నవసృష్టికోసం కృషి సలిపి క్షోభా, ఉద్వేగాలతోచేసిన రచనలు సరకం, ముస్తిష్కంలో లేబొరేటరీ, అతుకీదీపం మొదలైనవి ఉజ్జ్వలరూపంలో ఎదురవుతాయి. వాటిసుత్యలోంది కొన్ని గేయాంశాక్షిశాలవంటివికూడా తొంగిచూస్తున్నాయి ఉదాహరణకు శాల్యాం, యశోరాశి, పునర్నవం గమనించదవచ్చు. మరోమెట్టు దిగిన కవిత్వంలో సిద్ధాంతదర్శాధోరణి, నినాదశ్రోయమైన శాస్త్రీయధారయుగాంతరలేఖలు, అనంతసంగ్రామం, ప్రణవంలో త్రివర్ణాలు మొదలైనవాటిల్లో కనిపిస్తున్నాయి. "మనిషిమనిషిమధ్య వంక్తులువదివి, వంక్తులగర్భంలోకిదిగి భయవిస్మయాలనుచూసి నుండెల్లోపోల్లాడి అలసిపోయాను"అని రచయిత తననుగూర్చి వ్రాసుకున్నారు. అలసిపోయినప్పటికవిత్వచ్ఛాయలు కూడా ఈసంపుటిలో కనపించినదంతా శైతగారాస్తున్నాను. దీపావళి, ఘంటాపథం మొదలైన శీర్షికలక్రింద కనిపించక పోవు.

అమృతంవంటి కవిత్వాన్ని సరాల్లోకి ఎక్కించుకొన్న శ్రీ చాళరధి వంటి రచయితలు అలసిపోయి జనసృష్టికోసం జరుపవలసిన కృషిలో ఢీలాపడరాదు. కవిత్వమే అమృతమైనప్పుడు 'కాస్తుచచ్చుపడ' నీయరాదు.

శ్రీ చాళరధి భావుకతకునంబంధించిన ఉదాత్తాను దాత్తాల ఎగుడు దిగుడుల' యీపునర్నవం వలయువారు దేశోద్ధారక గ్రంథమాల 3-5-1027 నారాయణగూడ, హయిదరాబాద్ చిరునామాకు వ్రాయగలరు.

రత్నావళి

శ్రీహర్షుని నాటికకు గ.శ్రీ. న. ఆచార్య, మానాప్రగడ శేషశాయిగార్ల ఆంధ్రానువాదం. పబ్లిషర్స్: అర్జేంట్లిఅండ్‌కో, సరస్వతీపవర్ ప్రెస్, రాజమహేంద్రవరం. వెల రూ॥ాయిన్నర.

సంస్కృత సాహిత్యములో శ్రీహర్షుని రత్నావళి, ప్రియదర్శికా, నాగానందాలు ఇప్పటికే పలువురికి సువరిచితాలు- (ఈనాటికలు హర్షవర్ధనుని కావనియు భావుకునివని యుకూడ ఒకవాదంఉంది) సాధారణంగా నాటికాసంప్రదాయాంప్రకారం శృంగారరసం పరిపోషింపబడి పట్టుబహిషికాక చేయగాఉండే ప్రియురాల్ని విదూషకుడి సహాయంతో నాయకుడు కలుసుకోడం జరుగుతుంది. ఆసమాగమ ఘట్టంలో అద్భుతరసం పోషింపబడుతుంది. శ్రీహర్షుని మూడునాటికలు ఇటువంటి సంప్రదాయరీతి బద్ధాలే. వైవిధ్యం శృంగారవర్ణనలోతప్ప రచనాపద్ధతిలో కనిపించదు. ఆంధ్రానువాదం విశ్వవిద్యాలయ సాహిత్యగ్రంథార్హమైన పద్ధతిలో సుబోధకంగాఉంది

అవర్సీయిజ్ ఎ ఫామిలీ

రైల్వేవారోత్సవ సందర్భంగా భారతరైల్వేలు సాధిస్తున్నప్రగతిని సూచిస్తూ పదిలక్షలమంది రైల్వేకార్మికులనుద్దేశించి ప్రచురింపబడిన కరపత్రమిది- దీని అనువాదాలు కూడా 12 భాషలలో ప్రచురింపబడ్డాయి. రైల్వే కార్మికుల పరస్పర సహకార ప్రోత్సాహకంగా రచింపబడ్డ యీకరపత్రం రెండురంగుల్లో ఆకర్షకంగా ముద్రింపబడింది.

వాయిస్ ఆఫ్ అమెరికా నుంచి తెలుగులో బ్రాడ్‌కాస్టులు

వారాని కొకసారి తెలుగులో బ్రాడ్‌కాస్టులు 1956 మే 6 వ తేదీనుంచి ప్రారంభించబడుతాయని ప్రకటించడానికి వాయిస్ ఆఫ్ అమెరికా మిక్కిలి సంతోషపడుతున్నది. ప్రతి ఆదివారం సాయంత్రం 6-30 మొదలు 7-00 గంటలవరకు (ఇండియన్ టైము ప్రకారం) ఈ బ్రాడ్‌కాస్టులు జరుగుతాయి. 6-30 7-00 మొదలు 8-30 నిమిషాల వరకు బ్రాడ్‌కాస్టు చేయబడుతుంది. ఇండియాలోని ప్రజల వద్దనుంచి, ముఖ్యంగా ఆంధ్ర ప్రజల వద్దనుంచి, గత కొన్ని సంవత్సరాలుగా వందల కొలది లేఖలు వచ్చాయి. ఇండియాలో ఆంధ్రభాష మాట్లాడే ప్రజలు అమెరికాను ఇంకా చక్కగా అర్థం చేసుకోడానికి. ఈ రెండు మహత్తర ప్రజాస్వామికాలమధ్య మైత్రి సద్భావాలను పెంపొందించగల ఉపయుక్త ఉపకరణంగా పనిచేయడానికి తెలుగు ప్రోగ్రాములు అమిత దోహదం చేయగలవని వారు ఆ లేఖలలో సూచించారు. వారి కోరికలను తీర్చడానికి ఇప్పుడు సాధ్యపడినందుకు మేము ఆనందపడుతున్నాం.

ఈ వారం వారంకార్యక్రమం పార్టువేవ్‌లో 25.26 మీటర్ల మీద, 42.19 మీటర్లమీద వినబడుతుంది.

ఈ కార్యక్రమాలను గురించి ఏవైనా వ్యాఖ్యానాలను, సూచనలను పంపదలచినవారు ఈ క్రింది చిరునామాకు పంపగలరు.

తెలుగు ప్రోగ్రాం, వాయిస్ ఆఫ్ అమెరికా పోస్టు బాక్స్ 708 న్యూఢిల్లీ లేదా తెలుగు ప్రోగ్రాం (ఇండియన్ సర్వీసెస్) వాయిస్ ఆఫ్ అమెరికా వాషింగ్టన్ 25, డి. సి.

స్త్రీని మోసగించిన దొంగలు

హైద్రాబాద్, ఏప్రిల్ 22

ఇంతవరకు అంతుదొరకని ఇద్దరు వ్యక్తులు సుల్తాన్‌బజార్ మార్కెట్ వద్ద ఒక స్త్రీని మోసగించి బంగారు కర్ణాభరణాలను స్వాధీన పర్చుకొని వాటికిబదులు కల్తీ ఆభరణాలు యిచ్చారు.

శ్రీమతి లక్ష్మమ్మ అనే స్త్రీ మార్కెట్‌కు వెడుతుండగా ఆయిరువురి మోసగాండ్రులలో ఒకడు రాగి ఉంగరాన్ని ఆమె ముందుకు విసిరాడు. ఆవెంటనే రెండవవాడు వచ్చి ఆవిషయమై ప్రశ్నలడుగుతూ ఆస్త్రీ దృష్టిని ఆకర్షించాడు. ఆతరువాతి ఆస్త్రీకి,మోసగాండ్రకు మధ్య జరిగిన వాగ్వివాదం ఫలితంగా ఆస్త్రీ రాగిఉంగరానికి బంగారు కర్ణాభరణాలను కోల్పోయింది. ఆమెయింటికి వచ్చినతరువాతనే తనకు జరిగిన మోసాన్ని తెలుసుకోగల్గింది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అణువాంబు ప్రయోగాలు జరగవలసిందే

స్టీవ్సన్ ప్రతిపాదన ఖండన

వాషింగ్టన్, ఏప్రిల్ 21

వచ్చే మాసంలో జరుగవలసి వున్న అమెరికా హైడ్రోజన్ బాంబు ప్రయోగాల్ని రద్దుచేయాలని డెమాక్రటిక్ పార్టీనాయకుడు అడ్లాయ్ స్టీవన్సన్ చేసిన ప్రతిపాదనను సెనెట్ అణుశక్తి కమిటీ అధ్యక్షుడు క్లింటన్ అండర్సన్ నేడు ఖండించారు.

అండర్సన్ అమెరికా పత్రికా సంపాదకుల సమావేశంలో ప్రసంగిస్తూ అమెరికా డెమాక్రటిక్ పార్టీ నాయకుడు స్టీవన్సన్ అమెరికా శాంతిపట్ల విశ్వాసాన్ని కలిగిలేదని వస్తున్న విమర్శల దృష్ట్యా అణు ప్రయోగాలను రద్దుచేయాలని విజ్ఞప్తి చేశారు.

కాని రష్యన్లు ఆరు మాసాలలో 8 ప్రయోగాలు చేసినప్పుడు అమెరికన్లు ఎందుకు చేయరాదని సెనేటర్ అండర్సన్ అన్నారు.

రచయితలకు సూచన

వార్తలు పంపువారు "సంపాదకులు గోలకొండ పత్రిక" అనివ్రాయక కార్యాలయోద్యోగుల పేర్లతో పంపుచుండుటచాలదినములనుండి గమనించుచున్నాము. ముందునుండి సంపాదకులు గోలకొండ పత్రిక అను చిరునామాకు మాత్రము వార్తలు పంపగలరు. మా కార్యాలయ వ్యక్తులపేర పంపవలదని కోరుచున్నాము. ఆఫీసుకు సంబంధించిన వ్యవహారములకు ఉత్తర ప్రత్యుత్తరములు మేనేజరు పేర జరుపగలరు.

మేనేజరు
గోలకొండ పత్రిక.

దేశఐక్యతను పరిపోషించాలి

ప్రజలకు ప్రధాని నెహ్రూ ఉద్బోధ

ముజఫర్‌పూర్, ఏప్రిల్ 22

ప్రధాని నెహ్రూ యిక్కడ రెండు లక్షలమంది ప్రజలుగల సమావేశములో ప్రసంగిస్తూ దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని దేశ ఐక్యతను పరిపోషించడానికి కృషి చేయాలని ప్రజలకు విజ్ఞప్తిచేశారు. చరిత్ర పునరావృత్తం కాకుండా చూడాలని కూడ ఆయన కోరారు.

రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘ నివేదికను ప్రస్తావించి శ్రీ నెహ్రూ పశ్చిమబెంగాల్, బీహార్, ఒరిస్సా, అస్సాం మున్నగు రాష్ట్రాల ప్రజలంతా తాము భారతీయుల మనే భావించాలన్నారు. సత్యాగ్రహం తమాషా అని పేర్కొని ఎవరైనా ఈ సత్యాగ్రహాలు ఉద్దేశించబడినవని ఆయన ప్రశ్నించారు.

బహుభాషాలు శాస్త్రీయ రంగంలో ఎంతో సాధించి పురోగమించాయని ఆయనన్నారు. అణుశాంతి పట్టణాన్ని, దేశాన్నికూడ నాశనం చేయగలదు. వాటిని సద్వినియోగం చేస్తే ప్రజలకు ప్రయోజనకరమవుతుంది.

ప్రధాని నెహ్రూ దేశములో పారిశ్రామిక విప్లవాన్ని తలపెట్టవలసి ఉన్నదని అన్నారు. ఒక మానంలోగా దేశములో ఆటమిక్ రియాక్టర్ నెలకొల్పబడుతుందని ఆయన అన్నారు. ఆయన అంతర్జాతీయ అణుశక్తి సమావేశానికి అధ్యక్షత వహించిన డా॥ హోమీ భాభాను అభినందించారు.

రైల్వేస్టేషన్ ప్రమాదం

సేటి సాయంత్రం 6 నుండి 9గంటల వరకు భరతనాట్యం కుమారి బి-లలిత అండ్ పార్టీ వారిచే విద్యానగరంలో జరుగుతుంది. రాత్రి 9 గంటలనుండి 12-00 వరకు "సతీ సక్కుబాయి" (నాటక ప్రదర్శనము శ్రీరామస్వామి బృందము వారిచే) ప్రదర్శింపబడ

స్వీకారం

కొత్త పత్రికలు

ఇండియన్ రైల్వేస్

ప్రజల నిత్యజీవితంలో ప్రయాణాలు ముఖ్యపాత్రను వహిస్తున్నవి. అందు ప్రముఖ స్థానాన్ని ఆక్రమించిన రైళ్లను గురించి, వాటి అభివృద్ధి వ్యాపారాలనుగురించి తెలుసుకోవాలనే ఆకాంక్ష ప్రయాణీకులకు సహజంగా వుంటుంది. భారత ప్రభుత్వ రైల్వే బోర్డువారు ఈ విషయంలో "ఇండియన్ రైల్వేస్" అనేదక్కని మాసపత్రికను వెలువరించడం ముదావహం. రైల్వే వారోత్సవాల సందర్భంగా వెలువడిన తొలినుంచికలో రైల్వేలలోని వివిధ అంశాలపై నిపుణులు వ్రాసిన వ్యాసాలు, తదితర సమాచారం పొందుపరచబడింది. రైల్వేలను గురించి తెలుసుకోనగోరే వారందరూ చదవదగిన పత్రిక. సంవత్సర చందా రు. 10. ప్రతులకు మేనేజర్, ఇండియన్ రైల్వేస్, గార్డెన్ రీచ్, న్యూఢిల్లీ అనిరాయాలి.

ది సేవన్

కార్టూన్ శ్రీ సి. శివన్ ప్రారంభించిన "ది సేవన్" ఆంగ్ల వారపత్రిక మొదటి మూడు ప్రతులూ మా కార్యాలయం చేరినవి. విడి ప్రతి 4 అణాలు. కార్యాలయం: మూర్తి ధర్ బాగ్, హైదరాబాద్-వ.

వనిత

శ్రీమతి అబ్బూరి ఛాయాదేవి, ఎం. ఏ. సంపాదకత్వాన ఆంధ్ర యువతీ మండలి (బర్కత్ పూర, హైదరాబాద్) వారు ప్రారంభించిన "వనిత" మాసపత్రిక తొలి సంచిక మా కార్యాలయం చేరింది. విడి ప్రతి 4 అణాలు.

సంఘ దురాచారాలకు ఎక్కువగా స్త్రీలే బలి అవుతున్న నేటి కాలంలో మహిళాభ్యుదయానికి ఉద్దేశింపబడిన పత్రికల అవసరం ఎంతైనా వుంది. తెలంగాణ ప్రాంతంలో యింతవరకు యిట్టి పత్రిక ప్రారంభింపబడలేదు. "వనిత" తలోటును తీర్చడమే గాక మహిళల పురోభివృద్ధికి దోహదంచేసే పత్రికగా వ్యాసాలతో మరింత ఆకర్షణీయంగా వుండుటందు తెలుపదగుతూ, ఆంధ్ర మహిళలందరికీ చేరువ చేయగలదని ఆశిస్తున్నాం.

తొలినుంచికలో శ్రీమతులు ఎన్. రాజ్యలక్ష్మి, నాయని కృష్ణకుమారి, డా॥ కొండా శకుంతలాదేవి, యల్లాప్రగడ సీతామహారి, రుక్మిణీ గోపాల్, ఛాయాదేవి, ద్వారం మంగతాయారు, లక్ష్మీభాగ్యనగర్ మున్నగు వారి ఆకర్షణీయ రచనలు, వార్తలు ఉన్నవి.

బాలానందం

ఇంతవరకుపిల్లలకు కేవలం మాసపత్రికలే ఉంటూ వచ్చినవి. బాల, చందమామ మున్నగు పత్రికలకు గల అధిక ప్రచారాన్ని బట్టి పిల్లలకు ఈ పత్రికలంటే ఎంత ఆసక్తి ఉన్నదీ వ్యక్తమవుతుంది. అయితే అవి మాసానికి ఒకసారే వెలువడేవి గనుక పిల్లలు అంతకాలం తోడికి వట్టవలసి వస్తున్నది. అలాగాక వారానికి ఒకసారి పిల్లలకు వినోదం, విజ్ఞానం కల్గించే పత్రిక వెలువడటం వారికి చాల సంతోషదాయకంగా వుంటుంది. ఆంధ్రదేశంలో పిల్లలవిజ్ఞాన వికాసాలను పెంపొందింపడానికి కృషిచేస్తున్నవారిలో అగ్రగణ్యులైన శ్రీ నాయని రాఘవరావు గారు ఈగాది సందర్భంగా "బాలానందం" అనే పేరుతో పిల్లల వారపత్రికను వెలువరించడం ఎంతో ప్రశంసింపదగిన ప్రయత్నం. ఈ తొలినుంచికలో పిల్లల్ని ఆకర్షించే శీర్షికలన్నీ ఉన్నవి. పిల్లలంతా యిట్టిపత్రికల్ని ప్రోత్సహింపవలసి వుంది. విడిప్రతి 0-1-6 మాత్రమే. కార్యాలయం 38, సుల్లివాన్స్ గార్డెన్ రోడ్, మైలాపూర్, మద్రాసు 4.

మీరా రైతు ప్రత్యేక సంచిక

తెలుగు ఉగాది సందర్భంగా నెల్లూరు వారపత్రిక "జమీన్ రైతు" ప్రత్యేక సంచికను వెలువరించినది. ఈ సంచికలో శ్రీయుతులు మాగంటి బాపినీడు, గొర్రె శాటి వెంకట సుబ్బయ్య, నీలాటులు వి. వాగయ్య లింగమూర్తి, స్టేజి నటుడు స్థానం నరసింహారావు ప్రభృతులు వ్రాసిన వ్యాసాలు, విశేషాలు ఉన్నవి. విడిపత్రిక 8 అణాలు.

జ్యోతి

కల్వకుర్తి ఉన్నత పాఠశాల తెలుగు వార్షికసంచిక మా కార్యాలయానికి అందింది. విద్యార్థులరచనా వ్యాసాలను వెలికితీస్తున్న ఈసంచిక ముద్రణమరింత ఆకర్షకంగా ఉండేట్లు మున్ముందు శ్రద్ధకనబరుస్తే బాగుంటుంది.

పంచవర్ష ప్రణాళిక అమలు

విజయవంతం చేయడానికి యువకుల్ని ప్రోత్సహించ నిర్ణయం

గుంటూరు, ఏప్రిల్ 21

గుంటూరు జిల్లా యువ కార్యకర్త సమితి కార్యకర్గ ప్రథమ సమావేశం శ్రీ కొమ్మనేని వెంకటేశ్వరరావు గారి అధ్యక్షతన గుంటూరులో మొన్న జరిగింది. సమావేశంలో శ్రీయుతులు పరుచూరి వెంకటరత్నం, వాసిరెడ్డి సత్యనారాయణ, కె. యిన్నయ్య, పి. సూర్యనారాయణయ్య ఇన్నయ్య, గుట్టపల్లి సుబ్బారావు మొదలగు ముఖ్యులు పాల్గొన్నారు.

సమావేశంలో పంచవర్ష ప్రణాళికను జయప్రద మొనరించుటకు రైతులూ గ్రామీణ యువజనులలో తీవ్రోత్సాహాన్ని ప్రోత్సాహాన్ని కల్గించుటకు కృషిచేయాలని తీర్మానించారు. యువజన, విద్యార్థి శిబిరాలలో విరివిగా పాల్గొనవలసిందిగా గ్రామీణ యువ విద్యార్థులను కోరుతూ తీర్మానించారు. సాంఘిక సేవా కార్యకలాపాలలో మరుగైన పాత్ర వహించుటానికి నిశ్చయించారు.

మే నెల మొదటి వారంలో గుంటూరులో ఆంధ్ర ప్రదేశ్ యువ కర్తల మహా సభలు జరుపుటకు తీర్మానిస్తూ విర్పాట్లు చేయుటకు ఈ కింది ఆహ్వాన సంఘం ఏర్పరచబడింది.

శ్రీ దరువూరి వీరయ్యగారు (అధ్యక్షులు), శ్రీయుతులు యస్. భగవంతరెడ్డి, వాసిరెడ్డి సత్యనారాయణ, పరుచూరి వెంకట రత్నంగారలు- (ఉపాధ్యక్షులు) శ్రీ ఎన్. ఇన్నయ్య (ప్రధాన కార్యదర్శి) శ్రీ కోటపాటి వెంకటేశ్వరరావు (సహాయ కార్యదర్శి) శ్రీ టి- నారాయణ శాస్త్రి (సహాయ కార్యదర్శి) సభ్యులు శ్రీయుతులు యస్. వీరాచారి, యస్-విజయరాజకుమార్, జి-రామస్వామి రెడ్డి యం- యల్- ఏ- వెంకటలింగారెడ్డి, కె. ఇన్నయ్య, గుట్టపల్లి సుబ్బారావు కొమ్మనేని వెంకటేశ్వరరావు, నాగెళ్ల నాగేశ్వరరావు పాలిబండ్ల రత్నయ్యనారాయణ, సోమవరపు వెంకట చంద్రరావుగార్లు-

మహాసభలనాటికి నిబంధనావళి తయారుచేయుటకు, తీర్మానాలు రూపొందించుటకు శ్రీయుతులు యస్- విజయరాజకుమార్, యస్- వీరాచారి, దరువూరి వీరయ్య వాసిరెడ్డి సత్యనారాయణ (కన్వీనరు) గార్లతో ఉపసంఘం నియమించారు-

ఆ మహాసభలకు కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ పంజాబ్‌రావు దేశముఖ్, ఆంధ్ర వ్యవసాయ మంత్రి శ్రీ కందుల ఓబుల రెడ్డి హైదరాబాదు వ్యవసాయ మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి, ఆంధ్ర ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, శ్రీ పి- తిమ్మారెడ్డి యం-యల్- ఏ- ఆంధ్ర విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి సర్దార్ గౌతు లచన్న శ్రీమతి భారతదేవి రంగా శ్రీ పి. రామగోపాల్ నాయుడు యం-యల్-ఏ- గార్ల నాహ్వానించాలని తీర్మానించారు-

బౌద్ధ జయంతి

పలువురు విదేశీయులు ఇండియావచ్చే వైనం

బొంబాయి, ఏప్రిల్ 21

బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ మురార్జీ దేశాయిగారు బొంబాయి శాసనసభలో "బుద్ధభగవానుని 2500 వ జన్మదినోత్సవసందర్భమున పలుదేశములనుండి అనేక మంది పాల్గొననున్నారు. ఈ బుద్ధజయంతి ఈసంవత్సరం జరుగుతుంది. బొంబాయిలో నియమింపబడిన బుద్ధజయంత్యుత్సవ సంఘం యాత్రికుల సౌకర్యార్థం తగు సన్నాహములను చేయుచున్నది- బౌద్ధభక్తులను భారతదేశంలో గల ప్రఖ్యాత పవిత్ర స్థానములను దర్శించుకొనుటకు విర్పాట్లు గావించుచున్నారు. యాత్రికులకు రైల్వే సౌకర్యములు, కన్సెషన్లు కూడా లభ్యమగునని" తెలిపియున్నారు.

సాంఘిక విద్యావిధానం-లక్ష్య లక్షణాలు

శ్రీ. కె ఎమ్. పణిక్కర్

విద్యావ్యాప్తికోసం స్వచ్ఛంద సంస్థలేర్పడి కృషిచేయడం అనేది మనలో పరంపరానుగతంగా వస్తున్న సంప్రదాయం. క్రమబద్ధమైన పద్ధతిలో వయోజన విద్యకోసం పాటుపడడం యిటీవలనే ప్రారంభమైనప్పటికీ, పురాతన భారతీయ సమాజంలో యీసమస్యయొక్క ప్రాముఖ్యాన్ని ఎవరూ గుర్తించ లేదనుకోవడంగాని యీ సమస్యా పరిష్కారానికి తత్కాలానుగుణ్యమైన సంస్థలను నెలకొల్పలేదనుకోవడంగాని అపోహే అవుతుంది. పుష్కరాలూ, పూజా పునస్కారాలు, దేవాలయోత్సవాలూ, సంతలూ, యీ అన్నిటి ద్వారా ఏదో ఒక సందర్భాన్ని కల్పించుకొని విద్యాబోధ చేయడానికి మన పూర్వీకులు కృషి చేస్తూ వచ్చారు. నిజానికి నేటికీ నిలిచిఉన్న మన హరికథా కాలక్షేపాలు, పురాణ కాలక్షేపాలు, భజనలూ, జానపద కళా ప్రదర్శనలు, సాంఘిక విద్యా ప్రచార సాధనాలలో అగ్రగణ్యమైనవి. దేశంలో అక్షరాస్యులైన వారిసంఖ్య అత్యల్పమే అయినా, యీ సంస్థల ద్వారా భారతీయ సంస్కృతీ ప్రభావం పణలలో దళదిళాలా వ్యాపించి గాఢంగా వేరూనింది. నమట్టి కుటుంబ సంప్రదాయం అనేది ఇందుకు నిదర్శనమవుతుంది. కళ్ళ ఎదుట ఉన్నట్టుండి మాయమైపోతున్న మన యీ ప్రాచీన నమట్టి కుటుంబ సంప్రదాయం సాంఘిక విద్యా ప్రచారానికి మరో సాధనంగా ఉపయోగపడింది. మన పురాణ గాథలూ, మత గ్రంథాలలో బోధించిన నీతి సూత్రాలూ, మన ఆచారాలూ, మన మర్యాదలూ -సంస్కృతి పద నిరుక్తమయ్యే సర్వస్వరం నమట్టి కుటుంబాలలో పెద్దతరం వారి ద్వారా చిన్నతరం వారికి నూరి పొయ్యడం జరుగేది. నమట్టి కుటుంబం ఒక సాంఘిక విద్యా పాఠశాల వంటిదనడం ప్రమాత్రం అత్యుక్తి కాదు.

అయితే, వయోజన విద్యానమస్యా యీనాడు ఒక నూతన స్వరూపాన్ని తాల్చింది. ప్రజాస్వామిక సమాజం అనేది సత్యంగా పని చేయాలంటే, అన్ని తరహాల ప్రజలకు నిరంతరం ఏదో ఒక రూపంలో విద్యాబోధ జరుగుతూ ఉండాలి. సాంకేతికంగానూ, యింకా అనేక యితర విభాగాలుగానూ, మన సమాజం అనుక్షణం పరిణామం చెందుతూంది. ఈ నూతన విజ్ఞానాన్ని ప్రతి వ్యక్తికీ మనం అందజేయాలి. సాంఘిక విద్య అంటే యీనాడు సమాజంలో పరివర్తనాన్ని తెచ్చే ఒక మహత్తరమైన సాధనం. కాని మన పూర్వీకులు సృష్టించుకొన్న సాంఘిక విద్యా సంస్థలు మన పురాతన సంస్కృతిని యథాతథంగా కాపాడుకోవడానికి మాత్రమే ఉద్దేశింపబడ్డాయి. ఈ నాటి సాంఘిక విద్య అలాకాదు. నవనాగరకతను నిర్మించుకొంటున్న పరిణామశీలమైన సమాజం యొక్క అవసరాలను అది తీర్చగలగాలి. కొత్త అభిప్రాయాలను, కొత్త ప్రమాణాలను, కొత్త సాంఘిక సంబంధాలనుపరిచారంచేసి వాటిని ఆదరణ పొందేట్లు చూడాలి, ఒక్కమాటలో చెప్పాలంటే నేటి సాంఘిక విద్య మన నవజీవనానికి శ్రీకారం వంటిది.

వయోజనులందరికీ బోటింగు హక్కును కల్పించి, మన దేశంలో ఒక నూతన ప్రజాస్వామిక వ్యవస్థను నెలకొల్పారు. ఇంతమంది బోటింగు హక్కుగల జనాభా మరే దేశంలోనూ లేదు. కాని మన ప్రజలలో నూటికి ఎనభైవంతుల మంది నిరక్షరకుక్షులు. అక్షర జ్ఞానానికీ అసలైన విద్యకూ సంబంధంలేదని వాదించవచ్చునుగాని, ఏది ఎలా ఉన్నప్పటికీ, యీ సమస్యను త్వరలోనే పరిష్కరించక పోయినట్లయితే, మన జాతీయ జీవితానికి గొప్ప ముప్పు ఏర్పడక తప్పదు. అయితే, ప్రజలూ, ప్రభుత్వమూ కూడా యీ సమస్యయొక్క ప్రాముఖ్యాన్ని గుర్తించడం ముదావహం.

సాంఘిక విద్యఅంటే ఏమిటి? వయస్కులైన వారికి అక్షరజ్ఞానం కల్పించడం మాత్రమే వయోజన విద్యకాదు. అక్షరజ్ఞానం అనేది యీ సమస్యలో ఒక చిన్న అంశం మాత్రమే. సార్వజన విద్యావ్యాప్తికై ప్రభుత్వం తయారుచేస్తున్న కార్యక్రమాల ఫలితంగా నిరక్షరాస్యత నిర్మూలనం త్వరలోనే సాధ్యమౌతుందని ఆశించవచ్చును.

అయినా సాంఘిక విద్యకు సంబంధించిన సమస్య అందువల్ల పరిష్కారం కాదు. నిజానికి కొద్దిగొప్పో అక్షరజ్ఞానం సంపాదించిన వారికే సాంఘిక విద్య అవసరమౌతానమ్మకం. చదివిన చదువు మళ్ళీ మరచిపోకుండా చెయ్యడమే సాంఘిక విద్య లక్ష్యంకాదు. విన్నవీ అనేది మానవ సహజమైన ఉదాసీనతకు, నిర్జాగరమైన మానసిక దౌర్బల్యానికి లక్షణం. దీనితో మనం నిరంతరం పోరాటం సాగించాలి-

పాఠశాలలలో నిన్నటి విషయాలకు సంబంధించిన చదువు నేడు చెబుతారు. అయితే యీమామూలు చదువులవల్ల మనకు కలిగే ముఖ్యమైన లాభం ఏమిటంటే, నిరంతరం విద్యాసాధనకు ధారణ శక్తి అభివృద్ధికీ, వివిధ విషయాలను సమన్వయపరచుకొని అవగాహన చేసుకోగల శక్తిని మనలో పెంపొందించడానికి కావలసిన కొన్ని గట్టి ఉపకరణాలు దానివల్ల లభిస్తాయి. అయితే ఇది మానసికాభివృద్ధికి పెట్టవలసిన కనీసపు పెట్టుబడి వంటిది. నిరంతర జాగరూకతతో దానిని పెంపుచేసుకోక పోయినట్లయితే, మూలధనంకూడా త్వరలోనే వారిందుకు పోతుంది. ఏ వ్యక్తి అయినా, ఇట్టి సాధనసంపద ఎంత ఉన్నప్పటికీ పుస్తక భాండాగారాలు, దర్శనాలు, వివాదాలు, మీమాంసలు, గోష్ఠులు, ఎడతెగని అధ్యవసాయం లేనిదే బుద్ధి పదును తక్కి విద్యాగరిష్ఠుడు కాజాలడు. కాబట్టి పైశ్రేణినుంచీ క్రింది శ్రేణి వరకు అందరికీ, మానసిక వికాసానికి అనువైన సౌకర్యాలను కల్పించి నవచైతన్యాన్ని రేకెత్తించడమే సాంఘిక విద్యకు ముఖ్య లక్ష్యమై ఉండాలి- వెనుకబడిన తరగతుల విషయంలో మనం ప్రత్యేకశ్రద్ధ వహించవలసి ఉంటుంది. అది తక్కువ స్థాయిలో ఉన్న సామాన్య ప్రజానీకంయొక్క విద్యా ప్రమాణాలను ఎలా అభివృద్ధి చేయాలన్నదీ మనం ఎదుర్కొనవలసిన ముఖ్య సమస్య- ప్రభుత్వం ఆధ్వర్యాన ఏర్పాటు చేయబడుతున్న గోష్ఠులలో, ఇందుకు సంబంధించిన ప్రక్రియలు, విధానాలు, దృక్పథాలు, మహిళల విద్యకు సంబంధించిన సమస్యలు చర్చించబడుతున్నాయి. సాంఘిక విద్యలో అంతర్భాగంగా వినోద కార్యకలాపాలను సాంస్కృతిక కార్యకలాపాలను నిర్వహించే విషయమైకూడా ఒక ప్రత్యేక గోష్ఠిలో చర్చలు జరిగాయి.

ఈ నవయుగంలో విజ్ఞానాభివృద్ధి ఫలితంగా మన కెన్నో నూతన సాధనాలు సమకూడాయి. సినిమా, రేడియో, టెలివిజన్ సాంఘిక విద్యావ్యాప్తికి ఉత్కృష్టమైన సాధనాలుగా ఉపకరిస్తాయి. ఈమూడింటి అవతరణవల్ల యీ సమస్యవివిధంగా ఇప్పుడు క్రొత్త రూపు తాల్చిందీ సులభంగా ఊహించుకోవచ్చును. వీటి ద్వారా దిగంతరాలలో దుర్గమ ప్రాంతాలలో నివసించే ప్రజలకు కూడా ఆధునిక విజ్ఞానాన్ని సమగ్రంగా అందజేయవచ్చును. సాంస్కృతిక విద్యా బోధన విధానాలయ వినోదంతో మిళితం చేయవచ్చును- పూర్వీకులకుకథా కాలక్షేపాన్ని క్రొత్త తీరులలో నిర్వహించవచ్చును. సినిమాల ద్వారా ప్రజలకు కథలు చెప్పడమే కాకుండా, క్రొత్త ప్రత్యక్షంగా చూచి నేర్చుకొనే అవకాశం కూడా ప్రజలకు కల్పించబడింది. కాని యీ నూతన సాధనాన్ని సంపూర్ణంగా సద్వినియోగ పరచుకోగలగాలంటే, ప్రభుత్వమే దానిని నిర్వహించడం అవసరం ప్రైవేటు ఫిల్ము పరిశ్రమదారులు సాంఘిక విద్యావ్యాప్తికి పూనుకోవాలని కోరడం అంత సమంజసం కాదు. కాబట్టి ప్రభుత్వం యీ సమస్య పట్ల ఆసక్తి ప్రదర్శించే ప్రజా సంస్థలతో సంప్రతించి, సాంఘిక విద్యావ్యాప్తికి సినిమాను ఎలా ఉపయోగపరుచుకోవాలనే విషయమై ఒక పథకాన్ని తయారు చేయాలి. ప్రభుత్వప్రతినిధులు, సాంఘిక విద్యా ప్రవీణులు, ఫిల్ము పరిశ్రమ అధినేతలతో కూడిన ఒక శాశ్వతమైన సలహా సంఘాన్ని ఇందు నిమిత్తం నియమించడం అవసరం.

ఇక రేడియోకునంబంధించినంతవరకు, యీ సమస్య ఏకుంఠక్లిష్టమైంది కాదు. ఎందువల్లనంటే, రేడియో శాఖ ప్రస్తుతం ప్రభుత్వ పరంగానే నిర్వహించబడుతోంది ఈసందర్భంలో మనం నిర్వహించవలసిన ముఖ్యమైన కర్తవ్యం ఏమిటంటే, రేడియో సెట్ల ధరలు ప్రజాసామాన్యానికి అందుబాటులో ఉండేట్టు చూడటం కాక సెట్లు విరివిగా తయారుచేయగల్గితేనే గాని, యీ సాధనాన్ని మనం సంపూర్ణంగా వినియోగపరుచుకోలేము. అధ్వర్యవసాయాత్తు దేశంలో రేడియో శ్రవణాభ్యాసం ప్రబలంగా వ్యాపిస్తోంది. కాని మారుమూల కుగ్రామాలకు కూడా విద్యుచ్ఛక్తి సౌకర్యాలు లభిస్తేనేగాని, అక్కడివారు రేడియోలను ఉపయోగించుకోవడం సాధ్యపడదు. కాబట్టి మన సాంఘిక విద్యాభివృద్ధి మన పారిశ్రామిక ప్రగతిపై ఆధారపడి ఉందనేది విదితం.

టెలివిజను యింకవరకు ఇండియాలో అడుగుపెట్టలేదు. మరికొన్ని సంవత్సరాల లోగా అధునాతన పట్టణ ప్రాంతాలలోనైనా యీ సౌకర్యం ఏర్పాటుకాగలదని ఆశించవచ్చును. సినిమా రేడియోల సమ్మేళనమే టెలివిజను, సాంఘిక విద్యా వ్యాప్తికి ఇది పటిష్ఠమయిన సాధనంగా రూపొందగలదు.

మన సాంఘికవిద్యా కార్యక్రమం ఫలప్రదం కావాలంటే, ఆధునిక సాధన విధానాలన్నిటినీ మనం సంపూర్ణంగా వినియోగించుకోవాలని జోక్యం చెప్పగోరుతున్నాను సంప్రదాయ సిద్ధంగా వస్తున్న పద్ధతులు అమూల్యమయినవే ననడంలో సందేహములేదు కాని, ఆధునిక విధానాలతో పురాతన విధానాలను మేళవించుకొన్నప్పుడే మన పూర్తి లాభంపొంద గలుగుతాము. రేడియోద్వారా కలికాలక్షేపం ప్రసారం చేసినట్లయితే, అదికొన్ని వందల ప్రజలకు మాత్రమే కాక వేలాది జనానికి వినిపిస్తుంది- టెలివిజన్‌లో ఒక నాటకాన్ని సినిమాలో ఒక కథను ప్రదర్శించినట్లయితే, లక్షలాది ప్రజల మనఃఫలనాలపై దాని ప్రభావం పడుతుంది.

సాంఘికవిద్యానమస్యను ప్రజలదైనందిన జీవితమునుంచి విడదీసి పరిష్కరించ లేము. ప్రజలు పల్లెటూళ్లలో ప్రజల నిత్యకృత్యాలతో దీనికి సంబంధముంది. సమాజాభ్యుదయ కార్యక్రమాలు, జాతీయ వికాస కార్యక్రమాలు, కోర్డ్ యూనియన్‌లు, సహకారోద్యమాలు సాంఘిక విద్యావ్యాప్తికి అపారంగా దోహదం చేయగలవు. మనుళా దేశం మొత్తంమీద 100,000 గ్రామాలలో ఇప్పుడు అమలు జరుపబడుతున్న కమ్యూనిటీ ప్రాజెక్టులే సర్వోత్కృష్టమయినసాంఘికవిద్యా కార్యక్రమమని చెప్పవచ్చును. ఇదేవిధంగా పట్టణ ప్రాంతాలలో నివసించే కార్మికులకు క్రోడ్ యూనియన్ ఉద్యమంద్వారా సాంఘిక విద్య బోధించబడుతోంది. నిధ్రాణమైఉన్న సమాజాన్ని జాగరితం చేయడానికి ఈ ఉద్యమాలు ఎంతైనా ఉపకరించగలవు.

ఇక విద్యావంతులయిన వారి విషయం క్లుప్తంగా ప్రస్తావిస్తాను. పాఠశాలలలోనూ, కళాశాలలలోనూ చదివిన విద్యార్థుల సంగతి మనం ఏమాత్రం పట్టించుకోవనవసరంలేదని అనిపించవచ్చును.

కాని యీచదువు కేవలం విద్యాసాధనాలను సముపార్జించడం వంటిదే కాని, విద్యా సముపార్జన కాదనే విషయం మరుగుపర్చరాదు. అంతేకాక యీ చదువు గతకాలపు సాంఘికశక్తుల ప్రతిబింబం ఎప్పటికప్పుడు కాలగతికి అనుగుణంగా నిరంతరం విద్యా సముపార్జన చేయడానికి వారికి అవకాశం కల్పించాలి. గ్రంథాలయాలు, గోష్ఠులు స్వచ్ఛందసంస్థలు ఏర్పాటు చేయడమే కాకుండా వికాగ్రతతో నిర్దిష్ట ప్రయోజన సాధనకు అనువైన వ్యవస్థను రూపొందించాలి.

సాంఘిక విద్యా సమస్య పరిణామశీలమయిన ప్రజా స్వామిక సమాజాలన్నీ ఎదుర్కొనే ముఖ్యసమస్యలలో అగ్రగణ్యమయినది. దేశవ్యాప్తమయిన, సమర్థమయిన సాంఘిక విద్యా విధానం లేనిదే ప్రజా స్వామిక సమాజం అభివృద్ధి చెందలేదు. అట్టి విధానం ఏర్పడిననాడే నూతన సాంఘికశక్తుల ప్రాబల్యాన్ని నూతనపరిణామాలనూ ప్రజలు అవగాహన చేసుకొని వాటి కనుగుణంగా తమ దృక్పథాన్ని సరిదిద్దుకోవడం సాధ్యపడుతుంది.

రేడియో

హైదరాబాద్

411.0 మీటర్లు (730 కిలోసై)

మంగళవారం, ఏప్రిల్ 24

ఉ॥ 6- 50 సుప్రభాత్ (రి), 6-55 కార్యక్రమ వివరణ 7- 00 తె- వా, 7- 15 ఎ. కె- కమల మ్యూజిక్ 7- 45 క. వా, 8- 00 అం. వా, 8- 15 హిం- వా, 8 30 అంబదాస్ ఆప్టే: ఖయాల్ 8- 45 మహమద్ అజీముద్దీన్ ఖాన్: గీత్, ఘజల్ 9- 00 ప్రసారనమాప్తి.

మ॥ 12- 30 భక్తి లహరి (రి), 12-50 సు. వా, 1 00 నాత్, కవాలి (రి), 1.10 గేయాంబుధి (రి), 1-50 తె. వా, 2- 00 ప్రసార సమాప్తి-

సా॥ 5- 30 హనక్ మహ్మద్: వ్యర్థకుండల్ 5- 45 మహ్మద్ అజీముద్దీన్ ఖాన్: గీత్, ఘజల్ 6- 00 మరాఠీలో కార్యక్రమము 6- 30 రాగ్‌రంజన్ (రి), 6-40 స్థానిక పర్యటనలు 6- 45 గ్రామసీమ ఆరోగ్య విషయములపై శ్రోతల ఉత్తరాలకు డాక్టర్ జవాబులు గీతావళి: ఇ.వి.ఎస్. ప్రకాశం 7- 00 తె. వా, 7- 15 గ్రామసీమ వచ్చే మాసానికి వ్యవసాయదారులకు సూచనలు గీతావళి: ఇ- వి. ఎస్- ప్రకాశం వార్తలు, అభిప్రాయములు బజారుధరలు, వాతావరణము 7- 45 మహ్మద్ అజీముద్దీన్: గీత్, ఘజల్ 8- 00 పద్యములను పరిశీలించుట: ఆధునిక రీతులు ప్రసంగము ఆంగ్ల మూలము: డాక్టర్ నలీమ్ అలీ 8 15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8- 20 గీతావళి: సి. వి. ఆర్. పాటుర్తి 8- 30 వార్తాచిత్రణము (హిందీ) (ఢిల్లీనుండి రిలే) 8- 40 ఎమ్. నటేశన్ 9- 00 అం- వా, 9-15 ఉ. వా, 9- 30 బలీజార్ బూందే నాటిక (హిందీ) రచన.- ఓంకార్‌నాథ్ శ్రీవాస్తవ 10-00 ఎ. ఆర్- కౌసర్:ఖయాల్ 10-30 ప్రసారనమాప్తి.

ఇక విద్యావంతులయిన వారి విషయం క్లుప్తంగా ప్రస్తావిస్తాను. పాఠశాలలలోనూ, కళాశాలలలోనూ చదివిన విద్యార్థుల సంగతి మనం ఏమాత్రం పట్టించుకోవనవసరంలేదని అనిపించవచ్చును.

కాని యీచదువు కేవలం విద్యాసాధనాలను సముపార్జించడం వంటిదే కాని, విద్యా సముపార్జన కాదనే విషయం మరుగుపర్చరాదు. అంతేకాక యీ చదువు గతకాలపు సాంఘికశక్తుల ప్రతిబింబం ఎప్పటికప్పుడు కాలగతికి అనుగుణంగా నిరంతరం విద్యా సముపార్జన చేయడానికి వారికి అవకాశం కల్పించాలి. గ్రంథాలయాలు, గోష్ఠులు స్వచ్ఛందసంస్థలు ఏర్పాటు చేయడమే కాకుండా వికాగ్రతతో నిర్దిష్ట ప్రయోజన సాధనకు అనువైన వ్యవస్థను రూపొందించాలి.

సాంఘిక విద్యా సమస్య పరిణామశీలమయిన ప్రజా స్వామిక సమాజాలన్నీ ఎదుర్కొనే ముఖ్యసమస్యలలో అగ్రగణ్యమయినది. దేశవ్యాప్తమయిన, సమర్థమయిన సాంఘిక విద్యా విధానం లేనిదే ప్రజా స్వామిక సమాజం అభివృద్ధి చెందలేదు. అట్టి విధానం ఏర్పడిననాడే నూతన సాంఘికశక్తుల ప్రాబల్యాన్ని నూతనపరిణామాలనూ ప్రజలు అవగాహన చేసుకొని వాటి కనుగుణంగా తమ దృక్పథాన్ని సరిదిద్దుకోవడం సాధ్యపడుతుంది.

ఎన్నికకు మంచివి.

...of course DELICIOUS Dalmia BISCUITS

గోధుమ, పాలు, గ్లూకోజ్ మరియు బలమగు నిటమినులతో తయారు చేయబడినవి. మార్కెట్‌లో దొరుకు బిస్కట్లలో యివి చాల మంచివి.

పాటియాల బిస్కట్ మాన్యుఫాక్చరింగ్ లిమిటెడ్
రాజ్‌పూర (పెప్సు)

వివాహాలు మొదలైన శుభ కార్యములకొరకు
రంగురంగుల నూతన వస్త్రాలను కొని ఆనందించండి

బనారస్, కాంజీవరం, కంచి, పెద్దాపురం- క్రేప్, జార్జెట్ చీరెలు, కన్నులు మరియు గుంటూరు, గద్వాల, వెంకటగిరి, సేలం, మధుర, కోయంబత్తూరు, ఇత్యాది గ్రామీణుల చీరెలు, మిల్లు, బిన్ని, పులన్, కోటింగ్ షర్టింగ్‌ల రకాలు.

సరసమైన ధరలపై విక్రయించబడును. దయచేసి ఒకసారి సందర్శించ ప్రార్థన.

ఇట్లు
నీలకంఠ్ నరసింలు
బట్టల వర్తకులు, కోఠివద్ద, సుల్తాన్ బజార్,
A. A

రైల్వే ప్రయాణికులకు

మీ లగ్గేజిలో ఆభరణాలు, విలువైన రాళ్ళు, గడియారాలు, సిల్కులు, శాలువలు, కెమేరాలు, సంగీతవాద్యాలులేదా ఇతర

ప్రత్యేకవస్తువులున్నాయా?

ఒకవేళ ఉన్నట్లయితే- వాటి రవాణా బాధ్యతను రైల్వేకు అప్పగించేముందు మీరు ఏలగ్గేజి ప్యాకెట్‌లోకాని రు. 300 విలువకన్న మించిన వస్తువులుంటే.

(1) బుకింగ్ సమయంలో వాటి విలువను వ్రాతపూర్వకంగా తెలియజేయండి.
(2) మామూలు రవాణా రేట్లకు మించి వాటి విలువపై కొంతశాతం డబ్బు కట్టండి.

లేకపోతే రవాణాలో అవి నష్టమైనా, చెడిపోయినా, చెదరిపోయినా, బాధ్యత రైల్వే వహించజాలదు. పైన పేర్కొనబడిన వస్తువులేకాక కొన్ని ఇతరవస్తువులు కూడా "ప్రత్యేక వస్తువుల" జాబితా క్రింద మీకు రైల్వే టైంటేబిల్స్‌లో స్పష్టపరుపబడి ఉంటాయి. ఇందుకు సంబంధించిన వివరాలను మీకు దగ్గరలోఉన్న స్టేషను మాస్టరును కలిసి పొందగలరు.

సెంట్రల్, పశ్చిమ రైల్వేలు

నేటి రాత్రి నేటి రాత్రి
యం. యస్. గిటివారి
'మహాసతి సావిత్రి'
తా॥ నిరూపరాయ్, మహిపాల్, ఉమాకాంత్, అంజలీదేవి, యస్. యన్. త్రిపాఠి.
ప్రభాత్ హైదరాబాద్. చిత్ర సికింద్రాబాద్.
(Trupix) ఫిలిమ్ షో రిలీజ్.



చించోడ్ హరిజనుల విజ్ఞప్తి

ఇండ్లనిర్మాణానికి మంజూరి అయినవనిని ప్రారంభించుమని

హైదరాబాద్, ఏప్రిల్ 22

మహబూబ్‌నగరంజిల్లా పాడ్‌నగర్ తాలూకా చించోడ్ ప్రజలైన హరిజనులు సర్వేనంబరు 209 ఫీల్డు పాంతంలో 1 ఎకరం 28 గుంటల నేలలో హరిజనులకు యిండ్లనిర్మాణానికి మంజూరిఅయినవనిని జరిపించవలిసిందిగా కోరుతున్నారు. ఈ విషయం 2-2-1956 తేదీగల హైదరాబాదు రాష్ట్ర గజిట్ లో ప్రకటించబడింది. అదీగాక ఆగ్రామంలో త్రాగేనీటి వసతి లేదు. ఫలితంగా ప్రజలు చాలయిబ్బందులకు లోనవుతున్నారు. ఆభూమినిస్వాధీనంచేయవలసిందిగా హరిజనులుఅభ్యర్థిస్తున్నారు.

బ్రిటన్ - రష్యా నాయకుల చర్చలు

లండన్, ఏప్రిల్ 22

బ్రిటిష్ రష్యా నాయకులమధ్య నేటిరాత్రి తిరిగి చర్చలు ప్రారంభమైనవి- రేపుఉదయంగూడ చర్చలు జరుగుతాయి-

బ్రిటిష్ ప్రధాని ఈడన్ యింట జరిగిన ఈ చర్చలలో సోవియట్ ప్రధాని బుల్గానిన్, కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి కృశ్చేవ్ గాక సోవియట్ రాయబారి జాకోబ్ మాలిక్, సోవియట్ ఉపవిదేశాంగమంత్రి లోమికో కూడ పాల్గొన్నారు-

నిన్న ఈచర్చలకు హాజరైన చాలమంది ప్రజలు నేడు పార్కర్స్‌లో జరిగిన విందులో గూడ పాలొన్నారు-

నేటి రాత్రి నేటి రాత్రి

నరసు స్టూడియోస్

'భలేరాముడు'

(తెలుగు)

డైరెక్షన్: వేదాంతం రాఘవయ్య.

తారలు:- * నాగేశ్వరరావు * సావిత్రి ♦ రేలంగి ♦ సి. ఎస్. ఆర్. ♦ చలం ♦ గిరిజ ♦ గుమ్మడి ♦ సీత మున్నగు వారు.

సాగర్ ప్యారడైజ్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

మార్కండేయ వరంగల్

రాజశ్రీ రిలీజ్.

Cima

నేటి రాత్రి నేటి రాత్రి

శరవనభవ & యూనిటి పిక్చర్స్ వారి

'విధి విలాసము'

(తమిళము)

తెలుగు వ్యాఖ్యానముతో.

తా॥ నాగయ్య, యస్ వరలక్ష్మి, పద్మిని, శివాజిగణేశన్.

రాజేశ్వర్ సికింద్రాబాద్.

(Trupix) చమ్రియా రిలీజ్.

ఆసుపత్రుల అభివృద్ధి

నర్సులశిక్షణ ఏర్పాట్లను పెంపొందించనిర్ణయం

హైదరాబాద్, ఏప్రిల్ 21

అప్‌గ్రేడ్ చేయడానికి సంకల్పించబడిన వివిధ ఆసుపత్రులకు సాంకేతికనిపుణుల్ని ఏర్పాటుచేసే ఉద్దేశంతో స్థానికులకు లేబరేటరీ మరియు ఎక్సరే టెక్నీషియనులు. ఆక్యుపేషనల్ థెరపీవర్కర్లకుశిక్షణ యివ్వడానికి ఉద్దేశింపబడింది. నగరం మరియు జిల్లా ఆసుపత్రులలోని విస్తృతపరుచబడిన కార్యకలాపాలను పెంపొందించడానికి ఈ చర్యలు గైకొనబడుతున్నవి. ఒక వైద్యకళాశాలను నెలకొల్పడానికి కూడ సంకల్పించబడినది.

ప్రపంచ ఆరోగ్యసంస్థ, "యునిసెఫ్"ల సహకారంతో ప్రారంభించబడిన ఈ నర్సులశిక్షణ ప్రణాళిక ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో రాష్ట్రప్రభుత్వంచే శాశ్వత పోషిత పథకంగా చేపట్టబడుతుంది.

ప్రస్తుతం నర్సులకు ఉస్మానియా జనరల్ ఆసుపత్రి, కె-ఇ ఎం- ఆసుపత్రులలో శిక్షణ ఏర్పాటున్నవి. ద్వితీయ పంచవర్షప్రణాళికలోమరింత మంది నర్సుల్ని శిక్షణకు తీసుకొనేటట్లు ఈరెండు సెంట్రాలూ అప్‌గ్రేడ్ చేయబడినవి.

ఉద్యోగాల లీనీకరణ

అక్టోబరు 1 నాటికే పూర్తవుతుందని వివరణ

కర్నూలు, ఏప్రిల్ 21

ప్రతిపాదిత ఆంధ్ర- తెలంగాణ పరిపాలనా వ్యవస్థ లీనీకరణ నూతన రాష్ట్రంఏర్పడే అక్టోబరు 1 నాటికే పూర్తికాగలదని అధికార ప్రతినిధి ఒకరు పత్రికావిలేఖరులకుచెప్పారు కొంతకాలంవరకు ఆంధ్ర- తెలంగాణల పరిపాలనా వ్యవహారాలు ప్రత్యేకంగా జరుగుతాయని కొన్ని పత్రికలలో వెలువడినవార్త నిరాధారమైనదని ఆప్రతినిధిఖండించారు.

అట్టిఆశయం లీనీకరణ ఆశయానికి విరుద్ధంగనుక అవిషయమై అసలు ఆలోచనజరుగలేదని ఆప్రతినిధిఅన్నారు. కాని తెలంగాణ ప్రత్యేక అవసరాలను తీర్చడానికి ప్రత్యేక ప్రాంతీయకమిటీ ఒకటి ఉంటుంది.

ఆంధ్రప్రభుత్వ కార్యాలయాలు దఫాలుగా హైద్రాబాదుకు తరలించబడుతాయనే వదంతుల్ని కూడ ఆయన ఖండించారు. కర్నూలు

కొండజాతివారి సమస్యలు

మధ్యప్రదేశ్‌లోని సమావేశానికి హైద్రాబాదువారి ప్రయాణం

హైద్రాబాద్, ఏప్రిల్ 22

మధ్యప్రదేశ్‌లోని చిందాడలో 28వ తేదీనుండి 30 తేదీవరకు జరగనున్న ట్రైబల్ సంక్షేమశాఖలో పాల్గొనడానికి హైద్రాబాద్ సాంఘిక సేవాశాఖ సహాయడైరెక్టరు శ్రీ బాబూరావువర్మ, హైద్రాబాదు ఆదిమజాతిసేవక సమాజ ప్రధానకార్యదర్శి శ్రీ జి- శ్రీరాములు బయలుదేరివెళ్ళారు.

భారతీయ ఆదిమజాతి సంఘం యాజమాన్యంలో ఏర్పాటు చేయబడిన ఈశాఖలో వివిధ కొండజాతి సంక్షేమసమస్యలు, జాతీయ విస్తరణసర్వీసు బ్లాకులు, కమ్యూనిటీప్రాజెక్టులు, ద్వితీయ పంచవర్ష ప్రణాళిక అమలువిషయాలు చేరి వుంటాయి.

.....

పుదుచ్చేరి శాసనసభ

కాంగ్రెసునుండి విడుగురి రాజీనామా

పుదుచ్చేరి, ఏప్రిల్ 22

పుదుచ్చేరి రాష్ట్ర శాసనసభలోని విడుగురు కాంగ్రెసుసభ్యులు శ్రీ ఆర్- ఎల్. పురుషోత్తంరెడ్డియార్‌తోసహా కాంగ్రెసుపార్టీనుండి రాజీనామాయిచ్చి స్వతంత్రవర్గంగా ఏర్పడినారు.

అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ అనేక విధాలుగా నష్టాన్ని కలిగిస్తున్నదని పేర్కొంటూ వారు స్వతంత్రకాంగ్రెసు సభ్యులుగానే రాష్ట్రానికీ, కాంగ్రెసుకూ సేవచేయగలమనిఒక ప్రకటనలో పేర్కొన్నారు.

39 గురు సభ్యులుగల సభలో కాంగ్రెసుపార్టీవారిసంఖ్య 24 ఉండేది. ఇప్పుడది 1/ కి తగ్గింది. ప్రతిపక్షమైన పీపుల్స్‌ఫ్రంటుబలం 15.

రాజీనామాఇచ్చిన సభ్యులునలుగురు నిన్న ప్రతిపక్షంలో అసెంబ్లీలో ఓటుచేశారు.

— —

ట్రూమన్‌కుమార్తె వివాహం

మిస్సోరి, ఏప్రిల్ 22

అమెరికా మాజీ ప్రెసిడెంట్ ట్రూమన్‌కుమార్తె మార్గరెట్ ట్రూమన్‌కు "న్యూయార్క్‌టైమ్స్"నామయినంపాదకుడు క్లిఫ్టన్ డేనిం లకు నిన్న ట్రినిటీ ఎపిస్కోపల్ చర్చిలో వివాహం జరిగింది.

లోని సెక్రటేరియట్ శాఖలన్నిటినీ, హైకోర్టును అక్టోబరు 1 నాటికే హైద్రాబాదుకు తరలించడానికి ప్రయత్నాలు జరుగుతాయని ఆయనన్నారు.

కర్నూలు, విజయవాడ, గుంటూరులలోగల యితర కార్యాలయాల విషయంలోనే తగువనతి లభ్యంకాగానే హైద్రాబాదుకు వాటిగమార్చడానికి ఏర్పాట్లు జరుగుతాయి.

కర్నూలునుండి సెక్రటేరియట్ భవనాలను హైద్రాబాదుకు మార్చినప్పుడు తాత్కాలికంగా మద్రాసులోనున్న కొన్నికార్యాలయాలను కర్నూలుకుమార్చడం జరుగుతుందని ఆయనన్నారు.

పాట్నాకు నెహ్రూ ఆగమనం

విమానాశ్రయంలో ఘనస్వాగతం

పాట్నా, ఏప్రిల్ 22

నేడు ప్రొద్దున 6-15లకు పాట్నా విమానాశ్రయంలోచేరగానే, ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూగారికి ఘనంగా సన్మానం జరిగింది. అతనితోటు బిహార్ రాష్ట్ర గవర్నర్ శ్రీ ఆర్. ఆర్. దివాకర్ గారు ముఖ్యమంత్రి డా॥ శ్రీ కృష్ణసిన్హా గారుకూడా మణిపూర్ పురమునుండి వచ్చినారు. వారు అక్కడి నుండి హార్డింగ్ పార్కును సందర్శిస్తూ, జమూయికి రైలుమార్గం ద్వారా వెళ్ళినారు- జమూయిలో శ్రీనెహ్రూ బిహార్ పంచాయత్ పరిషత్తు ప్రారంభోత్సవము చేసినారు. సాయంత్రము 5-30 లకు గాంధీ మైదానంలో బహిరంగ సభలో ఉపన్యసించారు. ప్రధాని రేపు ఉదయం ఢిల్లీచేరగలరు.

సాంకేతిక విద్యా శాఖ అభివృద్ధి

ద్వితీయ ప్రణాళికలో విస్తరణ అంశాలు

హైదరాబాదు, ఏప్రిల్ 22

సాంకేతిక విద్యాశాఖ ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చాల అభివృద్ధివనుల్ని తలపెట్టినది. ఈప్రణాళికప్రకారం హైద్రాబాద్, వరంగల్, నిజామాబాద్, కొరంగాబాద్, నాందేడు, గుల్బర్గా, రాయచూరు జిల్లాలకు వర్తించే విధు ప్రణాళికలు ఉండగలవు. మొత్తం రు. 128 30 లక్షల ఖర్చులోనూ అప్పుడప్పుడు అయ్యే ఖర్చు రు. 36 లక్షలు, పరికరాలకు ఒకేసారి అయ్యేఖర్చు రు. 32-62లక్షలు. అందు రు. 10,76 లక్షలు విదేశీ మారకంలోనూ, భవనాలకు రు. 5. 9.68 లక్షలు వెచ్చించబడును. అందు రు. 40లక్షలుపెట్టుబడిఖర్చుల నుండి గైకొనబడును.

మూడు ప్రాంతీయ పాలిటెక్నిక్కులకు చెందిన ప్రణాళికలకు కేంద్ర ప్రభుత్వంనుండి ఆర్థికసహాయం లభిస్తుంది. అదేవిధంగా కార్మిక మంత్రాంగపు ప్రణాళిక క్రింద నిపుణులకు శిక్షణ సౌకర్యాలు కల్పించబడుతాయి. కేంద్ర ప్రభుత్వం నూటికి 60 వంతుల్ని, రాష్ట్రప్రభుత్వం 40 వంతుల్ని ఖర్చును భరిస్తుంది. ఐదు ఉపప్రణాళికలకు కేంద్రంనుండి రు. 9 లక్షలు మంజూరు చేయబడును. భవనాలు, పరికరాలకు రు. 20.32లక్షలు కేటాయించబడును. 29రేనుండిసాంకేతికంగా శిక్షణలైనవారికి పనికల్పించబడుతుంది.

వ్యవసాయ కళాశాల విస్తరణ

భారత ప్రభుత్వ సహాయంతో

హైదరాబాదు, ఏప్రిల్ 21

ఉస్మానియా విశ్వవిద్యాలయ వ్యవసాయ కళాశాల విస్తరణ విభాగం భారత ప్రభుత్వ ఆహార, వ్యవసాయ శాఖ మంజూరితో కలకొల్పబడింది. వచ్చే పంచవర్ష ప్రణాళికాకాలంలో రు. 6.50 లక్షల మొత్తం కావలసివుంటుంది. అందు ఫోర్డు ఫౌండేషన్ వాటా రు. 1 25 లక్షలు. మిగిలిన రు 5-25 లక్షలు ప్రభుత్వం భరించాలి.

800 మంది ఫీల్డుపనుల శిక్షణ ప్రణాళిక భారత ప్రభుత్వానికి పంపించబడింది. హిమాయత్‌సాగర్, రాయచూరు, రుద్రూర్, వరంగల్‌లలోని నాలుగు కేంద్రాలలోనూ ఒకో సమావేశం తొమ్మిది ఏర్పాటుచేసి, వర్షానికి రెండు సమావేశాలు ఏర్పాటుచేయాలని ద్వితీయ ప్రణాళిక మూడు, నాల్గు సంవత్సరాల కాలంలో సంకల్పించబడింది.

— —

నిలోఫర్ ఆసుపత్రి అభివృద్ధి

హైదరాబాదు, ఏప్రిల్ 22

నిలోఫర్ ఆసుపత్రి 1955 రేటలో వివిధరంగాలలో చెప్పుకోదగ్గ అభివృద్ధిని సాధించినది- "యునిసెఫ్" ఈ కాలంలో ఈఆసుపత్రికి అదనపు పరికరాలను సరఫరాచేసింది. అందు కొన్ని త్వరలో యిక్కడికి రానున్నవి- ప్రత్యేక పరికరాల కొనుగోలుకు రు. 20,000 కేటాయించబడినవి- రోగులసంఖ్య చాల ఎక్కువైనది రోజుకు సరాసరిని 165 మంది వస్తున్నారు-

లేఖావళి

తెలుగుటైపు రైటరు

ఆర్యా!

ఆంధ్రప్రదేశ్ సిద్ధాంతకర్తలు నన్నదికొద్దిలో ఆంధ్రదేశవ్యవహారాలు ఆంధ్రప్రభుత్వ వ్యవహారంతో బాటు ఎంతోపెరగడానికి అవకాశంవుంది. బ్రాసిన ప్రతి చిన్నకాగితం అచ్చు కావడమంటే సాధ్యంకాదు గనుక తెలుగుటైపురైటర్ ఈ నాడు అత్యవసరమై కూర్చుంది.

తెలుగుటైపు రైటర్ నిర్మాణానికి కీబోర్డు సూదనలు సుమారు 30 ఏండ్లనుండి పత్రికల్లో కనబడుతూనే వచ్చినవి. పెద్ద పెద్ద పత్రికాముఖులు సూచనలు చేస్తూనే వచ్చినారు. ఈ మధ్య ఆంధ్ర ప్రభుత్వం తెలుగుటైపు రైటరు విషయాన్ని తీసుకొని కీబోర్డు పరిష్కారానికి పూనుకొనినట్లు పత్రికలద్వారా ప్రకటితమైంది. తర్వాత తెలుగుటైపు రైటరు కమిటీవారు శ్రీ వీరరాజా ప్రకాశరావుగార్లకీబోర్డులను అంగీకరించి, ప్రభుత్వానికి నివేదించినట్లు తెలుస్తున్నది. హైదరాబాదులో డబీల్‌పుర వాస్తవ్యులు శ్రీతాదూరి లక్ష్మణాచారిగారు గూడ తెలుగుటైపురైటర్‌ను హైదరాబాదు ప్రభుత్వసహాయంతో నిర్మించారని తెలుస్తున్నది. ఆంధ్ర ప్రభుత్వపు దృష్టికి వచ్చిన శ్రీ వీరరాజా ప్రకాశరావు గార్లకీబోర్డులుకీబోర్డులుగానేయున్నవో లేక ఏవైనా కాంపిలు మిషీను మీద కెక్కించబడ్డాయో తెలియదు. శ్రీతాదూరి లక్ష్మణాచారిగారి టైపురైటరు మాత్రం కీబోర్డు మాత్రమే కాక, కాంపిలు మెషీను మీదికెక్కించబడి; సర్వాంగ సుందరముగా తయారైందని ఈ నడుమ తెలుగు సంస్కృతి సంఘ కార్యదర్శిగారు చెప్పినారు.

అయితే యిప్పుడు అఖిలాంధ్ర దేశములో ప్రభుత్వాల మద్దతుతో ప్రశస్తికి వచ్చిన మూడు కీబోర్డులు గూడ యంత్రాలతో సహా- ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ముందుకురాబోతున్నవని అనిపించవచ్చు. అప్పుడు ప్రభుత్వం నిపుణులవల్లతగినసలహాలు పొంది, దేశవ్యాప్తికి సరిపోయేటట్టు ఇంగ్లీషు కీబోర్డులాగా-ఏఒక్కదానినో అంగీకరించడం మేలుగాని, ఏవో కారణాలు పేర్కొంటూ- పోర్టబులుకు ఒకటిఅని; సామాన్యంగా ఒకటనీ, ఇంకొకదానికి ఒకటనీ రెండుమూడింటిని అంగీకరించడం భావ్యంకాదు. ముందుగానే ఈవిషయాన్ని ప్రజా ప్రభుత్వాల దృష్టికి అందించే ఊహతో వ్రాస్తున్నాను.

ఇట్లు

వి. రామారావు

— —

రష్యా కమ్యూనిస్టు మహాసభ నిర్ణయాలు

క్రింది కమిటీలు పరిశీలించాలని భారత కమ్యూనిస్టుపార్టీ తీర్మానం

పాల్ఘాట్, ఏప్రిల్ 12

భారత కమ్యూనిస్టుపార్టీ మహాసభ నేడొక తీర్మానంలో 20వ సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నిర్ణయాలను యింకనూ పరిశీలించి సోవియట్ కాంగ్రెసు నిర్ణయాలపై కేంద్రకమిటీ ఒక నిశ్చయానికి రావడానికి దోహదం చేయవలసిందిగా రాష్ట్ర మరియు జిల్లా యూనిట్లన్నిటికీ విజ్ఞప్తి చేసింది.

శ్రీ అలియఖోవ్ సోవియటు కాంగ్రెసుపై సమర్పించిన మూడు గంటల నివేదిక అనంతరం ఈ నిర్ణయం గైకొనబడింది.

కేంద్రకమిటీ గత మాసములో ఈ విషయమై ఒకనిర్ణయాన్ని గైకొనవున్న దృష్ట్యా ప్రస్తుత తీర్మానం చాల ప్రాధాన్యమును వహిస్తున్నది.

శ్రీ ఇ, ఎం ఎస్. నంబుద్రిపాడ్ ఈ తీర్మానాన్ని వివరిస్తూ సోవియటు కాంగ్రెసు నిర్ణయాలను సామాన్యంగా ఆమోదించడం జరిగిందని అన్నాడు.

— —

నిలోఫర్ ఆసుపత్రి డిప్లొమా గుర్తింపు

హైదరాబాదు, ఏప్రిల్ 22

బొంబాయిలోని ఫిజీషియన్స్ అండ్ సర్జన్స్ కళాశాల నిలోఫర్ ఆసుపత్రి పిల్లల ఆరోగ్యడిప్లొమాను గుర్తించినది.

ఇంగ్లండులోని ఫిజీషియన్సుఅండ్ సర్జన్సు రాయల్ కళాశాల కూడ ఈ డిప్లొమాను గుర్తించినది.

నూతన తెలుగు రాష్ట్ర నిర్మాణం

ఆంధ్ర, హైద్రాబాద్ అసెంబ్లీల తీర్మానాలకు

ఎ. పి. సి. సి. సమర్థన

విశాఖపట్నం, ఏప్రిల్ 22

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సర్వసభ్య సమావేశం మొన్న శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారి అధ్యక్షతలో జరిగిన ప్రత్యేక రాష్ట్రాల పునర్నిర్మాణం విషయమై ఆంధ్ర, హైద్రాబాద్ శాసనసభలు చేసిన తీర్మానాల్ని ఆమోదించినది.

శ్రీ నీలం సంజీవరెడ్డి, కళా వెంకటరావు, డి. సంజీవయ్యఅయ్యదేవర కాళేశ్వరరావు హాజరైనవారిలో గలరు.

కాంగ్రెసు మరింత బలపడడానికిగాను కాంగ్రెసులో విలీనంకావలసిందిగా శ్రీ తెన్నేటి విశ్వనాథంగారి అధ్యక్షతలో గల ప్రజాపార్టీకి శ్రీ అల్లూరివిజ్ఞప్తిచేశారు.

ఆంధ్ర, తెలంగాణలను విలీనం చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినందుకు ఆహ్వానిస్తూ పి. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు.

నూతన రాష్ట్రానికి "ఆంధ్రప్రదేశ్"అనే పేరును పెట్టాలని కోరుతూ ఆంధ్ర, హైద్రాబాద్ శాసనసభలు ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానాన్ని గౌరవించవలసిందిగా ఆ తీర్మానం భారత ప్రభుత్వాన్ని కోరింది.

బళ్ళారిని, మల్లాపురం జిల్లాలోని తెలుగు ప్రాంతాన్ని కర్నాటక రాష్ట్రంలో చేర్చినందుకు ఆతీర్మానం విచారాన్ని వెలిబుచ్చినది- ఇంకనూ ఒరిస్సా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, మైసూరు, మద్రాసు రాష్ట్రాలలో నున్న తెలుగు ప్రాంతాల్ని ఆంధ్ర, తెలంగాణలో చేర్చడానికి ఆ రాష్ట్రాల సరిహద్దుల్ని సవరించవలసిందిగా ఆ తీర్మానం కోరుతున్నది.

72 మంది సభ్యులతో నూతన రాష్ట్రానికి లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉండాలని భారత ప్రభుత్వానికి తీ సమావేశం సిఫారసు చేస్తున్నది. 184 గురు సభ్యులలో 100 మంది సమావేశానికి హాజరైనారు.

— —

ఇండియాలో బంగారం

1954 లో 239 వేల బోనస్సుల లభ్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

1954 సంవత్సరంలో భారత దేశం 2,39,168 బోనస్సుల బంగారాన్ని ఉత్పత్తి చేసింది. అందు 2,20,522 బోనస్సులు మైసూరులోని (కోలారు) బోర్డు గనులనుండి లభించినవి. ఈ వివరాలు భారత ఖనిజ సంపదపై ప్రచురించబడే సంచికలో వివరించబడినవి. హైద్రాబాద్‌లోని పట్టి బంగారు గనులనుండి ఆ సమయంలో 18,646 బోనస్సుల బంగారం లభ్యమైనది.

మైసూరు రాష్ట్రంలో నాలుగు బోర్డు గనులు మైసూరు, సండిద్రూగ్, గోర్గాం, ఛాంపియన్ రీఫ్ అనేవిగలవు అందు రాష్ట్రప్రదేశంలోనే ఎక్కువగా బంగారం లభ్యమౌతుంది.

— —

కాంపౌండర్ల కోర్సు

హైద్రాబాద్, ఏప్రిల్ 22

కాచిగూడలోని మారుతి ప్రసూతి మరియు నర్సింగ్ హోంలో కాంపౌండర్ల కోర్సు తరగతులు త్వరలో ప్రారంభమౌతాయి. అభ్యర్థులు ఏప్రిల్ 25 వ తేదీ ఉదయం 10 30 కు ఇంటర్వ్యూకు రావలసివుంటుంది.

— —

రాజ్య సభ సభ్యులుగా ఎన్నికైన శ్రీనరోత్తమరెడ్డిగారు శుక్రవారంనాడు జి. టి. ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి ఢిల్లీవెళ్ళారు. శ్రీజనార్దనరావుదేశాయ్‌నన్న విమానంలో బయలుదేరి ఢిల్లీ వెళ్ళారు. నేటి నుండి సమావేశ మౌతున్న రాజ్య సభ చర్చలలో వారు పాల్గొంటారు.

— —

హోం మంత్రి శ్రీబిందూ

ఏప్రిల్ 24 వ తేదీన బయలుదేరి రాయచూరు జిల్లా పర్యటనకు వెడుతారు. ఆయన ఏప్రిల్ 27 వ తేదీన నగరానికి తిరిగివస్తారు.

వారపత్రికావ్యాపారులు

గుబ్బా బుచ్చయ్యగారి

వెంకటేశం కమీషన్ ఎజంటు

టెలిఫోన్ నం. 4941

(గల్లారుపేటు)

హైద్రాబాద్ 4-1956

120 శేర్లు పల్లా	ఒ క్రయం	అమ్మకం
దొడ్డుబియ్యం కొ॥	46 0-0	48-0-0
సంబర్లు	49-0-0	51-0-0
సాంబర్లు కొ॥	54-0-0	56-0-0
సాంబర్లు తా॥	65-0-0	66-0-0
సూజలు	36-0-0	40-0-0
వరంగల్ సాం॥ కొ॥	57-0-0	60-8-0
వరంగల్ సాం॥ తా॥	67-0-0	70-0-0
కందులు పెద్దవి	42-8-0	43-0-0
కందులు చిన్నవి	37-9-0	38-8-0
సెనగలు	37-0-0	37-8-0
బెల్లం	21-12-0	37-0-0
తెల్లజొన్నలు	40-0-0	44-0-0
పచ్చజొన్నలు	31-0-0	33-2-0
మిరపకాయలు	200-0-0	250-0-0
కొడ్డుమిర్చి	150-0-0	180-0-0
పసుపు	115-0-0	126-0-0
ఉల్లిగడ్డ కొత్తది	8-0-0	10-0-0
చింతపండు కొ॥	51-0-0	46-0-0
నువులు	46-14-0	48-8-0
తెల్లనువ్వులు	85-0-0	100-0-0
ఇలాతిపలుకు చి॥	(నం॥ 1 కి)	57-8-0
బోధన శక్కరి	(నం॥ 1 కి)	90-0-0
ఆముదాలు		55-2-0
పెద్దకందిపప్పు	53-0-0	54-0-0
చిన్నకందిపప్పు	47-0-0	48-0-0
శనగపప్పు	45-0-0	46-0-0
పెసరపప్పు	60-0 0	62-0-0
మినుపపప్పు		82-0-0
లంకపిండి		45-0-0
పల్లా 1 కి		
ధనియాలు	75-0-0	78-12-0
ఆవాలు	93 12-0	97-8-0
12 శేర్ల మణుము		
అల్లం	7-0-0	8-0-0
దొల్లిగడ్డ	3-0-0	7-0-0
పల్చనూనె		16-0-0
ఆలుగడ్డ	3-2-0	3-4-0
40 శేర్ల మణుము		
కెయ్యి	100-0-0	115-0-0

ఈప్రకారము ఈ రోజు అయిన ధరలు వ్రాయించినాము- గిట్టినసరుకులు పంపవచ్చును- తెప్పించుకోవచ్చును-

వెండి, బంగారు ధరలు

నముద్రాల రాఘవులు గారి దండ్రయ్య దుకాణం

సిద్దంబర్ బజార్.

టెలిఫోన్ నం. 4890

హైద్రాబాద్, ఏప్రిల్ 21

బంగారం	104-8-0
అశోకచక్ర	104-21-0
నవరసు	67-0-0
వెండి 100 తు॥	160-0-0
బిల్లర తు 1 కి	1-13-8

నేటి రాత్రి

సి. ఎమ్. త్రివేది

సమర్పించు.

'పన్నా'

తా॥ పూర్ణిమ, రూప్‌మాల, చంద్రశేఖర్, కమల్, సప్రు, తివారి, మారుతి.

స్టేట్ హైద్రాబాద్

మినర్వా సికింద్రాబాద్.

జియా మల్లేపల్లి

డొమినియన్ ఫిలిమ్ రిలీజ్-

(Trupix)

మానవకోటికి విశ్వాసము ముఖ్యమైనది.

నవకళా నికేతన్ వారి

"దసర"

తారలు - నిరూపరాయ్, రూప్‌కుమార్, గోప్, జాగీర్‌దార్ గజానన్, యస్. యస్. త్రిపాతి,

రాయల్ అండ్ కృష్ణ

హైద్రాబాద్.

రాజశ్రీ రిలీజ్,

(Cima)

నేటి రాత్రి 4వ మహత్తరవారము నేటి రాత్రి

భరణీవారి "చింతామణి" (తెలుగు)

తా॥ భానుమతి, ఎన్. టి. రామారావు, జమున, యస్. వి. రంగారావు, రేలంగి.

దీపక్ మహల్

హైద్రాబాద్.

అజంతా

సికింద్రాబాద్.

రాజరాజేశ్వరి వరంగల్.

ఆలిండియా ఫిలిమ్ కార్పొరేషన్ రిలీజ్.

Cima.

Edited printed Published by N- Narotham Reddy M.A. at the Golkondapublications Ltd Hyderabad